

RNI NO:TELTEL/ 2023/89546

సూర్య రేఖ
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 471 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 10 జూలై 2025 | వెల : 4/-



# కమలంపై సంఘ్ ప్రభావం

- బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది
- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది
- దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి
- ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు

హైదరాబాద్

భారతీయ జనతా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కీలక మైన నిర్ణయాలను తీసుకుంటుంది. బీజేపీ గతంలో ఎన్నడూ లేని విధంగా పార్టీ కోసం పనిచేసిన వాళ్లను, ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవాళ్లు, కమిట్ మెంట్ తో పనిచేసిన వాళ్లకు మాత్రమే అవకాశాలు కల్పిస్తామని చెప్పకనే చెబుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను కొంత పక్కన పెడుతున్నట్లే కనపడుతుంది. దీంతో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతల్లో కొంత అసంతృప్తులు పెరిగిపోతున్నాయి. అయినా కేంద్రంలో అధికారంలో ఉండటంతో ప్రస్తుతానికి ఏమీ మాట్లాడేందుకు బయటకు రాకపోయినా వారు మాత్రం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.తెలంగాణలో కేంద్ర మంత్రి పదవులు రెండు ఇచ్చారు. అందులో ఒకటి కిషన్ రెడ్డి కాగా, మరొకరు బండి సంజయ్. ఇద్దరూ పార్టీలో సీనియర్ నేతలు. పార్టీతో దశాబ్దకాలం అనుబంధం ఉన్న వారు. ఇక్కడ సామాజికవర్గాలను చూడకుండా కేవలం పార్టీకి నిబద్ధతతో పనిచేసిన వారికి మాత్రమే అవకాశం కల్పించారు. రాజ్యసభ స్థానాన్ని కూడా పార్టీలో సుదీర్ఘకాలంగా ఉన్న కె. లక్ష్మణ్ కు కేటాయించారు. అంతే తప్ప మరొకరికి ఈ అవకాశం ఇవ్వలేదు. ఇక తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలు అనేక ఆశలు పెట్టుకున్నారు. కానీ అందరి ఆశలను తలకిందులు చేస్తూ పార్టీకి విధేయుడిగా ఉంటున్న కె.రామచంద్రరావును బీజేపీ అధ్యక్షుడిగా నియమించారు.

- మిగతా3లో



## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'

- "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికి సమయాన్ని కేటాయించాలని నిర్ణయించుకున్నా
- ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.
- సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉంది
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

# బీఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

- చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే ఆ పాట్లు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారు
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ నష్టపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు.
- కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించా
- కేసీఆర్ పాలనలోనే కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని
- కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం



హైదరాబాద్

చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంపై వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారని చెప్పిన సీఎం రేవంత్, నివేదికల వాస్తవ పరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచామన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది కొట్లాడారని, తెలంగాణ వచ్చాక కేసీఆర్ పదేళ్ల ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ గుర్తు చేశారు. గత బీఆర్ఎస్

- మిగతా3లో

# తెలంగాణలో రెండురోజులు వానలు

- హైదరాబాద్ సహా 18 జిల్లాలకు ఎల్లో అలెర్ట్!
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు
- బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షాలు




హైదరాబాద్

తెలంగాణలో రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల,

- మిగతా3లో

## 'అక్రమ ఓటు'పై వేటు.. ఈసీ చర్యలపై వివాదం ఎందుకు?



- అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ
- ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది



## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది

- వాటర్ బాంబ్ పేలనున్నది
- సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య
- అరుణాచల్ సీఎం పెమా ఖండూ
- యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్టును చైనా నిర్మిస్తున్నది



## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!

- శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!
- శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.
- తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు
- తాను చాలా బిజీగా ఉన్నా
- తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నా

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారుల సీజ్
- ఈ క్రమంలో 2023 అక్టోబర్ నుండి మార్చి15 వరకు కాల్ డేటాను బయటకు తీసే ప్రయత్నం
- పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్లు సిట్ అనుమానం



హైదరాబాద్

తెలంగాణ రాజకీయ ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో

- మిగతా3లో

# మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోంది
- మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు
- డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తాం



ఢిల్లీ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు.

- మిగతా3లో



## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన
- అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోంది
- రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యం

# ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

**పట్నా:** బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. మహిళా సాధికారతలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలన్నింటిలోనూ మహిళలకు 35% రిజర్వేషన్లు కల్పించనున్నట్లు ఆయన ప్రకటించారు. బిహార్‌లో శాశ్వత నివాసితులు అయిన మహిళలకు ఇది వర్తిస్తుందని తెలిపారు. "అన్ని రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో అన్ని వర్గాలు, స్థాయిలు, రకాల పోస్టులకు ప్రత్యక్ష నియామకాల్లో బిహార్‌కు చెందిన మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా 35% రిజర్వేషన్ అందిస్తాం" అని నితీష్ కుమార్ అన్నారు. అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని, రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యమని ఎక్స్ వేదికగా ఆయన ప్రకటించారు. పట్నాలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకుంది.



**కొత్తగా యువజన కమిషన్**

అంతేకాదు.. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ సహకారాన్ని మరింత పెంచుతూ కొత్తగా బిహార్ యువజన కమిషన్ (%దీఱష్ట్ముతీ ¯శీబ్ష్ట్ర జశీఎఎఱంంఱశీఅ%) ఏర్పాటు చేయనున్నట్లు నితీష్ ప్రకటించారు. 'బిహార్ యువతకు శిక్షణ ఇచ్చి మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పించి.. సమర్థులుగా మార్చడానికి మా ప్రభుత్వం బిహార్ యువజన కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలపడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. దీనికి ఈరోజు మంత్రివర్గం ఆమోదం తెలిపింద'ని నితీశ్ తెలిపారు.

**యువత అభ్యున్నతికి తోడ్పాటు..**

బిహార్ యువజన కమిషన్‌లో ఒక చైర్‌పర్సన్, ఇద్దరు వైస్-చైర్‌పర్సన్‌లు, ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా 45 ఏళ్లలోపు వారే ఉంటారు. రాష్ట్రంలోని ప్రైవేట్ రంగ ఉద్యోగాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత లభించేలా కమిషన్ పర్యవేక్షిస్తుంది. రాష్ట్రం వెలుపల చదువుతున్న లేదా ఉద్యోగం చేస్తున్న బిహార్ విద్యార్థులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు పాటు పడుతుంది. రాష్ట్రంలోని యువత సాధికారత, సంక్షేమానికి సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

# 'అక్రమ ఓటు'పై వేటు.. ఈసీ చర్యలపై వివాదం ఎందుకు?

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం ప్రారంభించిన ఓటర్ల జాబితా సవరణ అంశం స్థానిక రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ చెబుతోంది. అయితే, ఈ జాబితాలోకి బయటి పౌరులు ఎలా వచ్చారన్నదే అసలైన ప్రశ్న. ఓటరు నమోదుకు ఉపయోగించే ఫాం- 6లోని నిబంధనలే ఇందుకు కారణంగా కనిపిస్తున్నాయి. 18 ఏళ్లు నిండిన భారత పౌరులు తాము నివాసముంటున్న ప్రాంతంలోనే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు ఫాం-6 ఉపయోగపడుతుంది. ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది. దీని ప్రకారం దరఖాస్తుదారులు భారతీయులమని నిరూపించుకునేందుకు ఎలాంటి డాక్యుమెంట్లు అందించాల్సిన అవసరం లేదు. పుట్టినతేదీ, నివాసం ధ్రువీకరణ పత్రాలతోపాటు స్వీయ డిక్లరేషన్ ఉంటే సరిపోతుంది. ఇదే అదనుగా భావించి అక్రమంగా వలసవచ్చిన వారు ఆధార్ సాయంతో ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలా ఏళ్లతరబడి అనేకమంది ఓటు హక్కును పొందినట్లు అంచనా.



**2 కోట్ల మంది అక్రమ వలసదారులు..?**

భారత్‌లో దాదాపు 2కోట్ల మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు ఉన్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గతంలో హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో వెల్లడించారు. వీరంతా అక్రమ మార్గాల్లో దేశంలోకి ప్రవేశించారని, వీరికి సంబంధించి కచ్చితమైన డేటా సేకరించడం సాధ్యం కాదన్నారు. ఇలా అక్రమంగా ప్రవేశించి ఓటు హక్కు నుంచి పొందిన వారిని ఈ జాబితా నుంచి తొలగించాలనే వాదన ఉంది. ఇందుకోసం ఫాం-6తోపాటు కాకుండా ఎన్నికల ప్రక్రియనూ పునపరిశీలించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

**యెమెన్‌లో భారతీయ నర్సు మరణశిక్ష ఆగేనా?**

ఈ నేపథ్యంలో ఓటరు జాబితా నుంచి విదేశీయులను తొలగించేందుకు ఎన్నికల సంఘం బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టింది. భారత్‌లో ఇటువంటి సవరణను సుమారు 20 ఏళ్ల క్రితం (2003-04) చేపట్టారు. అప్పటినుంచి అనుబంధ సవరణలు మాత్రమే చేపడుతున్నారు. దీంతో విదేశీయులను గుర్తించే అవకాశం లేకుండా పోయింది. అందుకే సమగ్ర సవరణలో అత్యంత కచ్చితత్వంతో ఓటరు ధ్రువీకరణను ఎన్నికల సంఘం చేపడుతోంది. బిహార్‌లో 7.90 కోట్ల మంది ఓటర్ల నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమైన ఈసీ.. ఇప్పటికే 2.88 కోట్ల (36%) మంది నుంచి సంబంధిత దస్త్రాలు సేకరించినట్లు సమాచారం.

**ఆధార్‌పై వివాదం..**

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా పౌరసత్వాన్ని నిరూపించుకునేందుకు పదో తరగతి, జనన ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్టు వంటివి 11 రకాల డాక్యుమెంట్లలో ఏదైనా ఒకదాన్ని చూపెట్టాలని ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఇందులో ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి లేకపోవడం వివాదానికి కారణమైంది. ఈసీతోపాటు యూఐడీఏఐ కూడా.. ఆధార్ కేవలం ఐడీ ప్రూఫ్ మాత్రమేనని, పౌరసత్వాన్ని నిరూపించుకోవడానికి కాదని పేర్కొంటున్నాయి. మహారాష్ట్రలో మాదిరిగానే బిహార్‌లో ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తమకు అనుకూలమైన వారి ఓట్లు మాత్రమే జాబితాలో ఉండేలా మార్పులు చేస్తున్నారని ఆరోపిస్తూ ఈ విషయంపై సుప్రీంకోర్టునూ ఆశ్రయించాయి. ముఖ్యంగా 11 గుర్తింపు పత్రాల్లో ఆధార్ వంటివి లేకపోవడాన్ని సవాల్ చేశాయి. అంతేకాకుండా ఎన్నికలకు కొద్ది రోజుల ముందే ఈ ప్రక్రియను చేపట్టడాన్ని తప్పుపడుతున్నాయి.

## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది..



**ఇటానగర్:** అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో మెగా డ్యామ్‌ను చైనా నిర్మిస్తున్నదని ఆ రాష్ట్ర సీఎం పెమా ఖండూ తెలిపారు. ఆ వాటర్ బాంబ్ పేలనున్నదని అన్నారు. సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య అని ఆందోళన వ్యక్తం చేశారు. పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ సంచలన విషయాన్ని పెమా ఖండు బయటపెట్టారు. యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నదని తెలిపారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. అంతర్జాతీయ జల ఒప్పందంపై చైనా సంతకం చేయకపోవడమే దీనికి కారణమని అన్నారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు సమీపంలో చైనా నిర్మిస్తున్న మెగా డ్యామ్‌ను అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా కట్టాల్సి ఉందని సీఎం పెమా ఖండూ తెలిపారు. అయితే చైనాను నమ్మలేమని, అది ఏం చేస్తుందో ఎవరికీ తెలియదని చెప్పారు. చైనా నుంచి ఎదురయ్యే సైనిక ముప్పు కంటే చాలా పెద్ద సమస్యగా తనకు అనిపిస్తున్నదని అన్నారు. మరోవైపు 137 బిలియన్ల డాలర్ల వ్యయంతో 60,000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసే ప్రపంచంలోనే అతిపెద్ద జలవిద్యుత్ ఆనకట్టను చైనా కట్టడం వల్ల అరుణాచల్‌లోని తెగలకు, అస్తిత్వానికి, జీవనోపాధికి ముప్పు కలుగుతుందని పెమా ఖండూ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది చాలా తీవ్రమైనది. ఎందుకంటే చైనా దీనిని ఒక రకమైన 'వాటర్ బాంబు'గా కూడా ఉపయోగించుకోవచ్చు' అని అన్నారు. ఒకవేళ అంతర్జాతీయ నిబంధనలను చైనా పాటిస్తే ఈ డ్యామ్ వల్ల భారత్‌కు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అయితే చైనాను ఎవరూ నమ్మలేరని అన్నారు.

## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'



ఇంటర్నెట్ డెస్క్: కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా జీవనం నుంచి వైదొలిగిన అనంతరం భవిష్యత్ ప్రణాళికపై ఓ క్లారిటీ ఇచ్చారు. వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు ప్రకృతి వ్యవసాయంపై దృష్టిపెడతానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా. రసాయన ఎరువులతో పండించే పంటలతో వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శరీరాన్ని వ్యాధులకు దూరంగా ఉంచడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉందని అమిత్ షా పేర్కొన్నారు. "హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు ముఖ్యమైన శాఖ ఇచ్చారని అందరూ అన్నారు. కానీ, సహకారశాఖ మంత్రి బాధ్యతలు అప్పగించినప్పుడు మాత్రం.. హోంశాఖ కంటే పెద్ద శాఖ ఇచ్చారని నేను భావించా. ఎందుకంటే ఈ శాఖ దేశంలోని రైతులు, పేదలు, గ్రామాలు, పశు సంపద కోసం పనిచేస్తుంది" అని కేంద్ర మంత్రి వివరించారు.

## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!



ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పరిశోధనల్లో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. అంతరిక్షంలో జరుగుతున్న శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహంతో ఉన్నారు. భారతదేశం చేపడుతున్న ప్రయోగాలపై ఆయన ప్రత్యేక ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆక్సియం స్పేస్ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ లూసీ లోవ్ బుధవారం ఆక్సియం-4 మిషన్‌లోని సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు. తాను చాలా బిజీగా ఉన్నానని చెప్పారు. తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నామని.. అంతరిక్ష కేంద్రంలో చాలా ప్రయోగాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో తాను చాలా ఉత్సాహంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థల ఇస్రో సహకారంతో పనిచేస్తోందని.. ఈ విషయంలో తాను చాలా గర్వపడుతున్నానన్నారు. ఇదిలా ఉండగా.. భారత్ త్వరలో గగన్‌యాన్ మిషన్ చేపట్టబోతున్న విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు సంబంధించిన కీలక సమాచారాన్ని ఐఎస్ఎస్ నుంచి శుభాన్షు శుక్లా సేకరిస్తున్నారు. ఇస్రో చైర్మన్ వీ నారాయణ్‌తో ఐఎస్ఎస్ నుంచి మాట్లాడారు. యాక్సియమ్-4 భాగంగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుక్లా ఇస్రో చైర్మన్‌కు ఫోన్ చేసి తన ఆరోగ్యం, మిషన్ పురోగతి, ప్రయోగాల గురించి వివరించారు. మిషన్ పూర్తయ్యాక సవివరమైన డాక్యుమెంటేషన్ అందించాల్సిన ఆవశ్యకతను నారాయణ్ నొక్కి చెప్పారు. ఈ మిషన్ నుంచి లభించే పరిశోధనలు, ఫలితాలు భవిష్యత్తులో భారత్ చేపట్టనున్న గగన్‌యాన్ మానవసహిత అంతరిక్ష యాత్రకు కీలకం కానున్నాయని తెలిపారు. తాను ఐఎస్ఎస్‌లో నిర్వహిస్తున్న శాస్త్రీయ అధ్యయనాల లక్ష్యాలు, ఎదురవుతున్న సవాళ్లపై ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాన్షు అప్‌డేట్స్ ఇచ్చారు. ఈ మిషన్‌కు ఇస్రో మద్దతు ఉంటుందని నారాయణ్ ఈ సందర్భంగా తెలిపారు.

## నా పాలనకుగాను.. నాకు నోబెల్ బహుమతి రావాలి




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు నోబెల్ బహుమతి రావాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంతరం అడ్డంకులు సృష్టించినప్పటికీ ఢిల్లీ ప్రజలకు మంచి పాలన అందించినట్లు తెలిపారు. దీనికిగాను నోబెల్ బహుమతికి తాను అర్హుడని అన్నారు. పంజాబ్‌లోని మొహాలిలో జరిగిన బహిరంగ సభలో కేజ్రీవాల్ మాట్లాడారు. 'మా ప్రభుత్వం ఢిల్లీలో అధికారంలో ఉన్నంత కాలం పని చేయడానికి అనుమతించనప్పటికీ మేం పనిచేశాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఢిల్లీలో చేసిన పనులు, పరిపాలనకు నోబెల్ బహుమతి పొందాలని నేను భావిస్తున్నా' అని అన్నారు. కాగా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాపై అరవింద్ కేజ్రీవాల్ మడిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు ఆప్ పథకాలు గాడితప్పేలా వ్యవహరించారని విమర్శించారు. 'ఇన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఢిల్లీలో మొహల్లా క్లినిక్‌లను ఆప్ నిర్మించిందని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ వ్యక్తులు తమ బీజేపీ పాలిత మున్సిపల్ కార్పొరేషన్‌కు బుల్డోజర్లను పంపి ఐదు మొహల్లా క్లినిక్‌లను కూల్చివేశారు. వారికి ఏమి లభించింది? మున్సిపల్ కార్పొరేషన్ అన్ని ప్రభుత్వ మొహల్లా క్లినిక్‌లను కూల్చివేసింది' అని అన్నారు. మరోవైపు దేశ రాజధానిలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నాలుగు నెలల్లో ఢిల్లీలో పరిస్థితి దిగజారిందని అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. మొహల్లా క్లినిక్‌లను మూసివేశారని ఆరోపించారు. ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీరును తమ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వంలో ఈ పథకాలు గాడితప్పడంతో ఢిల్లీ ప్రజలు ఆప్ ప్రాముఖ్యతను గ్రహిస్తున్నారని అన్నారు.

## సీఎం మార్పు ఊహాగానాల వేళ.. ప్రియాంక గాంధీతో డీకే భేటీ



దిల్లీ: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై రాజకీయం ఎంతకీ తెగట్లేదు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని సిద్ధరామయ్య చెబుతున్నా.. సీఎం కావాలనే తన కోరిక అలాగే ఉందనే అర్థంలో డీకే శివకుమార్ బహిరంగంగానే పలు వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో సీఎం మార్పు అంశంపై మళ్లీ కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శివకుమార్ బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం ఇవ్వలేదు. రాష్ట్రంలో సీఎం మార్పుపై ఊహాగానాలు వస్తున్న వేళ ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు త్వరలో సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. కర్ణాటకలో రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది. ఐదేళ్ల పాలనలో మొదటి రెండున్నరేళ్లపాటు సిద్ధరామయ్య సీఎంగా ఉంటారని, ఆ తర్వాతి రెండున్నరేళ్లు డీకేను ముఖ్యమంత్రి చేయాలని వారు ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కూడా దాన్నే విశ్వసిస్తున్నారు. ఈ క్రమంలోనే త్వరలో శివకుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారని ఇటీవల పలువురు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బహిరంగంగానే వ్యాఖ్యలు చేశారు. శివకుమార్ సైతం ముఖ్యమంత్రి కావాలనే కోరికతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. సీఎం పదవిని ఆశించడంలో తప్పులేదు కదా.. అంటూ తన కోరికను పరోక్షంగా మరోసారి బయటపెట్టారు. దీంతో ముఖ్యమంత్రి పీఠంపై కర్ణాటక రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

# ఆ రోడ్డుకు విముక్తి కలిపించిన హైడ్రా

**హైదరాబాద్ :** దారికి అడ్డుగా ఉన్న ఓ పెద్ద గోడ వేలాది ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. ఆ గోడ వల్ల వేల మంది ప్రజలు నిత్యం 5 కిలోమీటర్లు ఎక్కువ ప్రయాణించిన పరిస్థితి నెలకొంది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్ రోడ్డు మీదుగా ప్రగతినగర్ కు చేరుకునేందుకు ప్రజలు నానా తంటాలు పడేవారు. మరి కొంత మంది తమది గేటెడ్ కమ్యూనిటీ తమ కాలనీలో నుంచి రాకపోకలు బంద్ అని అడ్డుగోడలు కట్టేవారు ఉన్నారు. ఇదంతా మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట, బాచుపల్లి గ్రామాల మధ్య నెలకొన్న వివాదం. దాదాపు 25,000 మంది ప్రజల రాకపోకలకు అడ్డంకిగా ఉన్న గోడను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) ఇటీవల కూల్చివేసింది. ఈ సంఘటన మల్లంపేట్ నుంచి బాచుపల్లి క్రాస్ రోడ్స్ ద్వారా ప్రగతి నగర్‌కు వెళ్ళే మార్గంలో జరిగింది. ఈ మార్గం సాధారణంగా 3 కిలోమీటర్ల దూరంలో ఉండగా.. ప్రణీత్ ఏపీఆర్ ప్రణవ్ అంటీలియా' అనే రియల్ ఎస్టేట్ సంస్థ నిర్మించిన గోడ కారణంగా ఈ దూరం 8 కిలోమీటర్లకు పెరిగింది. ఈ గోడ వల్ల చాలా రోజుల నుంచి పది కాలనీల నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మల్లంపేట్ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేసి, ఈ గోడను తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడెల్పు గల రహదారి మళ్లీ ఉపయోగంలోకి వస్తుందని విన్నవించారు. హైడ్రా అధికారులు ఈ ఫిర్యాదును పరిశీలించి, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌యూడీఏ) ఆమోదించిన లేఅవుట్ ప్రకారం ఈ ప్రాంతం గేటెడ్ కమ్యూనిటీ కాదని గుర్తించారు. హెచ్ఎండీఏ నిబంధన 7 ప్రకారం, రహదారులను అడ్డుకునేలా గోడలు నిర్మించకూడదని స్పష్టంగా ఉంది. దీంతో హైడ్రా ఈ గోడను కూల్చివేసి, రహదారిని పునరుద్ధరించింది. ఈ మూడు రోజులు జాగ్రత్త. దీని ఫలితంగా, బాచుపల్లి-మల్లంపేట్ కారిడార్‌లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గింది. ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ వద్ద ఇటీవల తెరిచిన ఎగ్జిట్ వద్ద హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ చర్యను పర్యవేక్షించారు. కొందరు వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని హెచ్చరించారు. ఈ గోడను కూల్చివేయడం వల్ల దాదాపు 25,000 మందికి పైగా ప్రయోజనం చేకూర్చింది బుద్ధ భవన్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో హైడ్రాకు రోడ్లు, పార్కులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై 49 ఫిర్యాదులు అందాయి. గాజులరామారం, చెంగిచెర్ల, కొత్తగూడ వంటి ప్రాంతాల నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. హైడ్రాకు ఈ ఫిర్యాదులను పరిశీలించి, చట్టవిరుద్ధ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు చేపట్టింది. ఈ చర్యలు ప్రజల రాకపోకలను సులభతరం చేయడమే కాక,



పటిష్టమైన పట్టణాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి

**ట్రెండింగ్ లో బతుకమ్మ చెరువు...**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు, వచ్చిన తర్వాత తేడా స్పష్టంగా కనపడుతోందని అంటున్నారు నెటిజన్లు. దీనికి తాజా ఉదాహరణగా బతుకమ్మ కుంటను చూపిస్తున్నారు. ఇది కళ్లముందు కనపడుతున్న మార్పు అని అంటున్నారు. హైదరాబాద్‌లోని అంబర్‌పేట ప్రాంతంలో ఉన్న బతుకమ్మ కుంటను ఆక్రమణల చెరనుంచి కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్(హైడ్రా) సాధించిన విజయాల్లో ఇది కూడా ఒకటి. బతుకమ్మ కుంటను కబ్జా కోరల్లోనుంచి రక్షించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు హైడ్రాకు సంబంధిత పత్రాలు అందజేయడంతో తొలి అడుగు పడింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్వయంగా ఈ కుంటను పరిశీలించి పునరుద్ధరణకు ఆదేశాలు జారీ చేశారు. కొంతమంది ఈ కుంట స్థలం తమది అంటూ హైకోర్టుని ఆశ్రయించినా తుది తీర్పు హైడ్రాకు అనుకూలంగా వచ్చింది. దీంతో నేడు ఇది కొత్తరూపు సంతరించుకుంది. కబ్జా కోరల్లో ఎలా ఉండేది. హైడ్రాకు ముందు బతుకమ్మ కుంట చెరువు సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టింది. మొదటి రెండు ఫోటోలు హైడ్రా సరస్సు పునరుద్ధరణ పనులను చేపట్టడానికి ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో తీసిన బతుకమ్మ కుంట చిత్రాలు అప్పుడు 20 ఎకరాలు.. దాదాపు 20 ఎకరాల పైచిలుకు విస్తీర్ణంలో బతుకమ్మ కుంటగా ఉండేది. క్రమంగా కబ్జాల బారిన పడి అసలు కుంటే కనుమరుగైపోయింది. ప్రస్తుతం ఇందులో కేవలం 6 ఎకరాలు మాత్రమే మిగిలుంది. దాన్ని కూడా కబ్జా చేయాలని చూశారు కొంతమంది. హైడ్రా చొరవతో దానికి బ్రేక్ పడింది. చెరువుని పునరుద్ధరించి అక్కడ పరిసరాల్ని పరిశుభ్రం చేశారు. దీంతో ఇప్పుడు బతుకమ్మ కుంట అందర్నీ ఆకట్టుకుంటోంది. గతంలో బతుకమ్మ కుంట ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది.. అని పోలుస్తూ ఫొటోలను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నారు. బతుకమ్మ కుంటను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోయి ఉంటే, ఈపాటికే అది పూర్తిగా కనుమరుగై పోయి ఉండేదని అంటున్నారు. అసలు బతుకమ్మ కుంట అనే జలవనరు కాలగర్భంలో కలసిపోయేదని, అది ఒక ప్రాంతం పేరుగా మాత్రమే మిగిలిపోయేదని చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంట చెరువును పునరుద్ధరించిన హైడ్రా మరియు రేవంత్ రెడ్డి గార్లకు హృదయపూర్వక ధన్యవాదాలు! మీ కృషితో మా సంప్రదాయ సంబరం మళ్లీ జీవం పోసుకుంది. సీఎం రేవంత్ చొరవ.. తెలంగాణలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ ఆక్రమణల తొలగింపుకి సిద్ధపడలేదు. పైగా బీఆర్ఎస్ నేతల ప్రోద్బలంతోనే కొన్నిచోట్ల ఆక్రమణలు జరిగాయనే ఆరోపణలున్నాయి. ఈ ఆక్రమణలతో హైదరాబాద్ నగరం ముంపుబారిన పడుతోంది. ఏ చిన్న వర్షం వచ్చినా నగరంలో నీరు నిలబడుతోంది. నాళాలు, కుంటలు ఆక్రమించడంతో వర్షపునీరు పోయే దారిలేక రోడ్లు మునిగిపోయేవి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఆక్రమణల తొలగింపుపై సీరియస్ గా దృష్టిపెట్టారు. విమర్శలు వస్తున్నా ఆయన ముందుకే వెళ్లడానికి నిర్ణయించారు. ఆ ఫలితాలు ఇప్పుడు కళ్లముందు కనపడుతున్నాయి. దీనితోపాటు మూసీ ప్రాజెక్ట్ కూడా పట్టాలెక్కితే హైదరాబాద్ రూపు రేఖలు సమూలంగా మారడం ఖాయం అంటున్నారు

# నిజామాబాద్‌లో ముందుకు సాగని పనులు

**నిజామాబాద్ :** నిజామాబాద్ నగరం నుండి 44వ జాతీయ రహదారి కి అప్రో రోడ్ గా ఉన్న నిజామాబాద్ హైదరాబాద్ ప్రధాన రహదారి మాధవ నగర్ టీ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్ఓబి పనులు నిర్మాణం గడువు ముగిసినప్పటికీ ఇంకా అసంపూర్తిగానే మిగిలిపోయాయి. గత మే 31 తో నిర్మాణ గడువు ముగిసినప్పటికీ జూన్ మాసం గడిచి జూలై ప్రారంభించి వారం రోజులు కావస్తున్నప్పటికిని. బుజ్జి మధ్యలో బెడ్ అప్రో పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. హైదరాబాద్ వెళ్లే మార్గంలో కేవలం కుడివైపున మాత్రమే పనులు జరుగుతున్నాయి. ఎడమవైపు మొండి పిల్లర్లు దర్శనమిస్తున్నాయి. దాదాపుగా ఇంకా ఈ సంవత్సరం పూర్తి వరకు పనులు కొనసాగుతాయన్న సందేహాలు ప్రజల నుండి వ్యక్తం అవుతున్నాయి. ఒకవైపు తమ వంతు పూర్తి సహకారం కేంద్రం పూర్తి బడ్జెట్ కేటాయించినప్పటికిని రాష్ట్ర ప్రభుత్వం నుండి సరైన నిధులు అందడం లేదని ఇటీవల ఎంపీ అరవింద్ విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బిఆర్ఎస్ గవర్నమెంట్ కాంగ్రెస్ గవర్నమెంట్ సహకరించ డం లేదని బహిరంగంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గానీ ఇన్చార్జి మంత్రులు గాని పత్రికలలో అరవిందు ఆరోపణలు వెలువడినప్పటికిని ఉలుకు పలుకు లేకుండా ఉండడంతో కాలంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు జరుగుతాయో లేదో అని సందేహాలు ప్రజల నుండి తలెత్తుతున్నాయి. 93. 31 రూపాయల తో చేపట్టిన ఈ ఆర్ఓబి బ్రిడ్జి పనుల గడువు దగ్గర పడింది. 20 25 మే 31 నాటికి ఈ పనులు పూర్తి కావాల్సి ఉంది. అని ఇప్పటివరకు పూర్తికాలేదు ఎందుకు రాష్ట్ర ప్రభుత్వాలే కారణం అని బిజెపి శ్రేణులు ఆరోపిస్తున్నాయి. త్వరితగతిన రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని పది రైల్వే ఓవర్ బ్రిడ్జిల్లా పనులు లక్ష్యంగా పెట్టుకున్నామని నిజామాబాద్ ఎంపీ అరవింద్ ప్రకటించినప్పటికిని మాధవ నగర్ ఆర్ఓబి పనులు ఇంకా పూర్తి కాలేదు. మే 31 నాటికి గడువు పూర్తయి. 40 రోజులు వస్తున్నప్పటికిని పనులలో ఎలాంటి పురోగతి లేదు..గడువులోగా పూర్తవుతుందనుకున్నా రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నిర్దిష్ట లక్ష్యం తో రాష్ట్ర ప్రభుత్వం గానీ స్థానిక ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో నిధులలేమితో. ఆర్ఓబి పనులు చెతకిలాబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో జాప్యం జరిగిన కారణంగా నిర్మాణ పనులలో ఆలస్యం జరుగుతోందని ఎంపీ అరవింద్ తెలిపారు. ఈ రైలు మార్గం మీదుగా భారీ హె గ్యాటర్లతో ఫ్లోరింగ్ షీట్స్ వేయాల్సి ఉంది ఈ పని మొత్తం ఒకవైపు నుండి కొనసాగడంతో మరొకవైపు పని మిగిలిపోయి ఉంది. ఒకవైపు ఫ్లోరింగ్ స్లాబ్ పనులు జరుగుతూ



ఉండడంతో మరోవైపు పనులకు గడువు దాటి పోయినప్పటికీని బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరగడం లేదు. నిజామాబాద్ నగరం లోకి ప్రధాన ప్రవేశ ద్వారం మాధవ నగర్ రైల్వే మార్గం మీదుగా ఉండడంతో నిత్యం జిల్లాలలోకి వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ మార్గం నుంచి 50 కి పైగా ప్రయాణికుల రైలు గూడ్స్ బండ్లు ప్రయాణిస్తుండడంతో తరచూ రైలు మార్గానికి ఇరువైపులా గేట్లు చేయడంతో తరచూ వాహనాలు కిలోమీటర్స్ కు పైగా నిలిచిపోతున్నాయి అత్యవసర సర్వీసులు గల వాహనాలు అంబులెన్స్ కూడా ఈ రైల్వే గేట్ వేయడంతో ట్రాఫిక్ లో చిక్కుకుపోతున్నాయి. ట్రైన్లు వెళ్లిన తదుపరి గేట్లు ఎత్తేయడంతో ఇరువైపుల వాహనాలు దూసుకు రావడంతో కురుక్షేత్ర యుద్ధ దృశ్యాన్ని తలపిస్తోంది. గంటల తరబడి రైళ్లకే ఎదురు చూసి విసిగి గేటు నుండి వాహనాలను తరలించే సమయంలో ప్రమాదాలకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. మాధవ్ నగర్ రైల్వే గేటు వద్ద పట్టాలపై నుంచి స్లాబ్ పనులు సాగాల్సి ఉందని అందుకు గాని ఇరువైపులా కొంత మేరకు పనులు నిలిపివేశామని పనులకు ఉపయోగించడానికి భారీ క్రేన్లు వచ్చినప్పుడు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుందని ఉద్దేశంతో పనులు నిలిచిపోయాయనీ సంబంధిత అధికారులు తెలిపారు. రైల్వే పనుల కారణంగా మిగతా పనులు జరపడంలో జాప్యం జరుగుతోందని రైల్వే అధికారుల అనుమతితో రైల్వే పట్టాల వరకు పనులు పూర్తి చేయనున్నట్టు ఆర్ఓబి పర్యవేక్షకులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారుల మధ్య సమన్వయం లోపించడంతోనే పనులలో తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విరు శాఖల సమన్వయంతోటే పనులు నిర్ణిత సమయానికి పూర్తవుతాయని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్ఓబి పనులు 20 22 సెప్టెంబర్ లో ప్రారంభం అయినప్పటికీని ఇప్పటివరకు 75% పూర్తికాగా మరో ముప్పు ఐదు శాతం పనులు పూర్తికావాల్సి ఉంది. నిర్ణీత సమయంలో మాధవ నగర్ రైల్వే బ్రిడ్జి పూర్తి అవుతే ఈ మార్గం గుండా ప్రయాణించే ప్రజల కష్టాలు తీరనున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

-మొదటిపేజీ తరువాయి

ప్రభాకర్ రావు డేటా కీలకంగా మారనుంది. వీటి నుంచి డేటాను సేకరించి పనిలో అధికారులు ఉన్నారు. వివరాల ప్రకారం.. ఫోన్ ట్యాపింగ్ కేసులో భాగంగా ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను సిట్ అధికారులు సీజ్ చేశారు. అనంతరం, ప్రభాకర్ రావు ల్యాప్‌టాప్, ఫోన్‌ను ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌కి సిట్ అధికారులు పంపించారు. ఈ క్రమంలో 2023 అక్టోబర్ నుండి మార్చి15 వరకు కాల్ డేటాను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ప్రభాకర్ రావు.. పలువురు బీఆర్ఎస్ నేతలతో, పోలీసు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపినట్టు సిట్ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇక, ఇప్పటికే నిందితులు, బాధితుల స్టేట్మెంట్ ఆధారంగా సిట్ అధికారులు ప్రభాకర్ రావును విచారిస్తున్నారు. రేపు మరోసారి సిట్ ముందుకు ప్రభాకర్ రావు రానున్నారు. 2023 నవంబర్ 15 నుండి 30 వరకు అందిన సర్వీసు ప్రొవైడర్ డేటాలో 618 ఫోన్ నెంబర్లను సిట్ గుర్తించినట్టు తెలుస్తోంది. మరోవైపు.. ధ్వంసమైన హార్డ్ డిస్కులలో ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన డేటా ఉన్నట్టు సమాచారం. దీంతో, సిట్ అధికారులు.. హార్డ్ డిస్కులపైన ఆశలు పెట్టుకున్నారు. డేటా రిట్రైవ్, హార్డ్ డిస్కులోని రహస్యాలపై సిట్ ఆరా తీస్తోంది.

## తెలంగాణలో రెండురోజులు వానలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

## బీఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

-మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వ నిర్ణయాల వల్లే తెలంగాణకు నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ నష్టపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, సవాల్ చేయలేదని సీఎం రేవంత్ స్పష్టత ఇచ్చారు. కేసీఆర్ పాలనలోనే కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ చెప్పారు. నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించిందని గుర్తు చేసిన సీఎం రేవంత్.. చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నీళ్ల సెంటిమెంట్ రేపుతున్నారన్నారు.

**కేసీఆర్, జగన్ అనుబంధంతో తెలంగాణకు తీరని నష్టం: సీఎం రేవంత్‌రెడ్డి**

మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. "బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదే

-మొదటిపేజీ తరువాయి



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహారిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కమలంపై సంఘ్ ప్రభావం

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ లోనూ అంతే జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే తమకు మంత్రి పదవి ఖాయమని చాలా మంది అంచనాలు వేసుకున్నారు. కానీ వారిందరినీ పక్కన పెట్టి సత్యకుమార్ యాదవ్ ను మంత్రి పదవికి ఎంపిక చేశారు. ఇక కేంద్ర మంత్రివర్గంలో పురంద్రీశ్వరి లాంటి వాళ్లను పక్కనపెట్టి శ్రీనివాసవర్మ లాంటి పార్టీకి నిబద్ధత కలిగిన నేతను ఎంపికచేయడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇక రాజ్యసభ సభ్యుడిగా పాకా వెంకట సత్యనారాయణ ఎంపిక కూడా అందరినీ ముక్కున వేలేసుకునేలా చేసింది. ఇక తాజాగా పార్టీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మాధవ్ ను ఎంపిక చేయడంతోనే ఇక ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఉండబోవన్న సంకేతాలు ఇచ్చినట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. భవిష్యత్ లోనూ ఎంపికలు ఇలాగే ఉంటాయని చెబుతుండటంతో పార్టీ మారి వచ్చిన నేతలు కొంత పునరాలోచనలో పడినట్లు తెలిసింది.

# సింగరేణిలో సార్వత్రిక సమ్మె విజయవంతం







**సమ్మెతో మూగబోయిన గని ప్రాంగణాలు**
**సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు**

**మందమర్రి,జులై09(సూర్య రేఖ)** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కార్మికుల ప్రాణ త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సింగరేణి కార్మికులు విజయవంతం చేశారు.జాతీయ కార్మిక సంఘాలు కార్మిక హక్కులు,చట్టాల పరిరక్షణ కోరుతూ ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బుధవారం సింగరేణిలో పూర్తిస్థాయిలో విజయవంతం అయింది.జిల్లాలో సింగరేణి విస్తరించి ఉన్న బెల్లంపల్లి,మందమర్రి,రామకృష్ణాపూర్,శ్రీరాంపూర్ ల పరిధిలో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా స్తంభించింది. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటీయుసీతో పాటు అన్ని జాతీయ,ప్రాంతీయ కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పాటై సమ్మె ఆవశ్యకతపై గత పది రోజులుగా గనులు డిపార్ట్మెంట్ల వారీగా గేట్ మీటింగ్ లు నిర్వహిస్తూ కార్మిక చట్టాల మార్పు వల్ల కలిగే నష్టాలను కార్మికులకు వివరిస్తూ,కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక హక్కుల పరిరక్షణకు సమ్మె ఆయుధమని,సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికులకు వివరించడంతో మెజారిటీ కార్మికులు సమ్మెకు సన్నద్ధమై సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించి స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొని తమ నిరసనను కేంద్ర ప్రభుత్వానికి వ్యక్తం చేశారు.సింగరేణి వ్యాప్తంగా భూగర్భ ఉపరితలంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు,కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెకు మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి,రవాణా పూర్తిగా నిలిచిపోయింది.కార్మికుల సమ్మెతో నిత్యం కళకళలాడే కోల్ బెల్ట్ రహదారులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి.ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సమ్మె సంపూర్ణం**

జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 11 డివిజన్ల లో సమ్మె విజయ వంతం అయింది.సింగరేణి వ్యాప్తంగా ఉన్న బెల్లంపల్లి, మందమర్రి శ్రీరాంపూర్ రామగుండం నుంచి 1,2,3 భూపాలపల్లి,కొత్తగూడెం,మణుగూరు,ఇల్లందు ఏరియాలలోని కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొనడంతో సింగరేణి వ్యాప్తంగా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్తంభించి యజమాన్యానికి సుమారు రూ.76 కోట్ల నష్టం వాటిల్లగా కార్మికులు రూ.13.7 కోట్లు వేతన రూపంలో నష్టపోయారు.

**బోసిపోయిన గని ప్రాంగణాలు**

సింగరేణి కార్మికులతో నిత్యం కళకళలాడే బొగ్గు గనులు దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెకు మద్దతుగా నిలవడంతో సింగరేణిలోని బొగ్గు గనులు కార్మికుల సందడి లేక నిర్మానుష్యంగా మారాయి. నిత్యం కార్మికులతో కలకల లాడే గని ప్రాంగణాలు సమ్మె మూలంగా బోసిపోయి దర్శనమిచ్చాయి. గనుల్లో అత్యవసర కార్మికులు మినహా మిగతా కార్మికులు విధులకు హాజరు కాక పోవడంతో సింగరేణి వ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచి పోయింది.

**సమ్మెకు మద్దతుగా ఆందోళనలు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మెకు మద్దతుగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు,ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. బెల్లంపల్లిలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మందమర్రిలో సిఐటియు ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టగా ఏఐటియుసి ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం నుండి మార్కెట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి పాత బస్టాండ్ జయశంకర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టారు. శ్రీరాంపూర్ లో సమ్మెకు మద్దతుగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ ధర్నా చేపట్టి లేబర్ కోడ్ ల జీవో కాపీలను,దిష్టి బొమ్మను దహనం చేశారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, ఆందోళనలతో సింగరేణి వ్యాప్తంగా మోడీ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నినాదాలతో మారుమోగింది. ఏది ఏమైనప్పటికీ సింగరేణి వ్యాప్తంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం కావడంతో జాతీయ కార్మిక సంఘాలలో రెట్టింపు ఉత్సాహం నెలకొంది.ఇదే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించి 10 గంటల పని విధానానికి స్వస్తి పలికాల్సిన అవసరం ఉందని మెజార్టీ కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

**జీవో నెంబర్ 282 కు వ్యతిరేకంగా**

నాలుగు లేబర్ కోడ్ లు అమలును నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశ వ్యాప్త సమ్మె విజయవంతానికి కార్మిక సంఘాలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంలోనే,రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార వాణిజ్య కేంద్రాల్లో 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ జిఓ నెంబర్ 282 జారీ చేసింది. నాలుగు లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు,వేతన భత్యాలు వంటి పోరాడి సాధించుకున్న అనేక రకాల సౌకర్యాలు కోల్పోయే ప్రమాదం ఉందని దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చి కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం 282 జీవో జారీ చేయడం పట్ల కార్మిక వర్గం తీవ్ర అసహనం వ్యక్తం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని కార్మికులు మండిపడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీఓ 282 ను వెనక్కు తీసుకోవాలని కార్మిక వర్గం డిమాండ్ చేస్తుంది.లేకుంటే రానున్న రోజుల్లో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జీవో 22 ప్రభావం చూపెట్టకముందే వెంటనే జీవోను రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

# పరబ్రహ్మ స్వరూపుడు గురుదేవుడు

గురు దేవో మహేశ్వరః
గురు సాక్షాత్ పరబ్రహ్మ
తస్మై శ్రీ గురవే నమః"

ఆషాఢ శుద్ధపౌర్ణమిని 'గురుపౌర్ణమి' లేదా 'వ్యాసపౌర్ణమి' అని అంటారు. గురువును బ్రహ్మ విష్ణు మహేశ్వర స్వరూపంగా పూజించే ఉత్కృష్టమైన సంస్కృతి మనది. గురువు త్రిమూర్తి స్వరూపుడు. బ్రహ్మలా జ్ఞానాన్ని మనలో పుట్టించి , విష్ణువులా రక్షించి, శివుడిలా అజ్ఞానాన్ని తుంచి మంచి చెడులను విశదీకరించి, మానవతా విలువలు, సద్గుణ సంపన్నతలు ఎలా పొందాలో నేర్పుతాడు. గురు పూర్ణిమను పురస్కరించుకుని గురువులను స్మరించడం వల్ల త్రిమూర్తులను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. ఆది యోగి, ఆది గురువైన మహా శివుడు ఆషాఢ పౌర్ణమి నాడు, సప్తర్షులకు జానబోధ చేశాడని శివపురాణం చెబుతున్నది. ఆషాఢ పౌర్ణమి దత్తాత్రేయుడు తన శిష్యులకు జ్ఞాన బోధ చేసిన రోజుగా దత్త చరిత్ర చెబుతుంది. వ్యాస మహాముని ఈ రోజున సత్యవతీ శంతనులకు జన్మించాడని, కొన్ని సంవత్సరాల తర్వాత ఆయన ఇదే రోజున వేదాలను ఋక్, యజుస్, సామ, అధర్వణ వేదాలుగా విభజించాడనీ ప్రతీతి. ఈ పుణ్య విశేషాలను పురుస్కరించుకుని ఆషాడ పౌర్ణమి నాడు గురు పూర్ణిమగా, వ్యాస పూర్ణిమగా జరుపు కుంటాము. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గదర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి, వివేక జ్యోతిని వెలిగించి, ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే "కృష్ణం వందే జగద్గురుం" అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు.

"దేవానాంచ ఋషీణాంచ గురుంకాంచన సన్నిభం
బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిం"

నవగ్రహాలలో గురుగ్రహం ఒకటి. దేవగురువు బృహస్పతి. గురు గ్రహానికి బృహస్పతి అని పేరు. సూర్యుని నుండి 5వ గ్రహం గురు గ్రహం. ఇతర గ్రహాల కంటే దీని బరువు రెండున్నరెట్లు ఎక్కువ. ఆంగ్లంలో గురు గ్రహాన్ని జుపిటర్ అని అంటారు. రోమన్ దేవతైన జుపిటర్ పేరు మీదుగా దీనికి ఆ పేరు వచ్చింది. గురుగ్రహం తన చుట్టూ తాను తిరిగి రావడానికి 9గం.50 ని.ల పడుతుంది. సూర్యుని చుట్టూ తిరిగి రావడానికి 11.86సం.ల కాలం పడుతుంది. గురు గ్రహానికి 16ఉపగ్రహాలు ఉన్నాయి. గురు గ్రహం పసుపు పచ్చగా కనిపిస్తుంటుంది. గురువు అంటే సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపుడు. గురువు శిష్యులలోని అజ్ఞానాంధకారాలను నిర్మూలించి జ్ఞానాన్ని, వెలుగును అందించే వాడు. పురాణాల ప్రకారం దేవతల గురువు బృహస్పతి. సప్త ఋషులలో అంగీరస పుత్రుడు బృహస్పతి. బాల్యంలోనే మహా పండితుడు. బుద్ధిమంతుడైనాడు. వేదాలను కూలంకశంగా అధ్యయనం చేసి, శాస్త్రాలను లోతుగా పరిశీలించి, రూప, గుణ, శీలంతో ప్రకాశించాడు. పరమేశ్వరుడైన శివుని ఆరాధించి అతడిని ప్రసన్నం చేసుకున్నాడు. పరమ పావనమైన కాశిలో శివలింగ ప్రతిష్ఠ చేసి ఘోర తపస్సుచేసి, శివుని అనుగ్రహాన్ని పొందాడు. గురువారం బృహస్పతిని స్మరిస్తూ నామకరణం చేయ బడింది. మానవుల ప్రవర్తనను నిర్ధారించే నవగ్రహాలలో బృహస్పతి ఒకటి. ఇతనికి వాచస్పతి అని మరొక పేరు కూడా ఉంది. కొన్ని వేదము ఋక్కులలో బృహస్పతిని అగ్ని అని భావించారు. గురువు - యజమానులకు పురోహితుడు. దేవతలకు గురువు. గురువు గుణాలకు అతీతుడు. ప్రకృతిలో కనిపించే ప్రతి అంశము మనకు గురువు. గురువు లేకుండా ఏ విద్య రాణించదని శాస్త్ర వచనం. అయోమయ స్థితిలో ఉన్న మనకు ఆనందం మన అంతరాత్మలోనే ఉందని గుర్తు చేసే మహాత్ముడే గురువు. మనం ఏ రంగంలోనైనా రాణించాలంటే, అనుకున్నది సాధించాలంటే ఉన్నతంగా ఎదగాలంటే గురువు మార్గ దర్శకత్వంలో శిక్షణ అత్యంత అవసరం. నిత్యానిత్యాలను వివరించి వివేక జ్యోతిని వెలిగించి ప్రగతి పథంలో నడిపించేవాడు గురువు. అందుకే కృష్ణం వందే జగద్గురుం అన్నారు. గీతాచార్యుడైన శ్రీకృష్ణభగవానుడు మనకు ఎన్నో విషయాలను బోధించాడు. భారతీయ సంస్కృతిలో గురువులకు ప్రత్యేకస్థానం ఉంది. యోగ సంప్రదాయంలో పరమ శివుడు ఆదియోగి. గురు సంప్రదాయంలో శివుడే ఆదిగురువు. పరమశివుడు తాండవం చేసే సమయంలో ఆయన చేతి ఢమరుకం నుంచి నాదం(శబ్దం) పుట్టింది. నాదం నుంచి వేదం పుట్టింది. ఈ వేదాన్ని శ్రీ మహా విష్ణువు బ్రహ్మదేవునకు ఉపాదేశించాడు (శివకేశవులకు బేధం లేదు, ఇద్దరూ ఒకే పరమాత్మ యొక్క భిన్న రూపాలు). బ్రహ్మదేవుడు ఈ వేదాన్ని ప్రామాణికంగా తీసుకుని సృష్టి చేశాడు. ఆ తర్వాత ఈ వేదాన్ని బ్రహ్మ దేవుడు తన కుమారుడైన వశిష్ట మహర్షికి, ఆయన తన కూమారుడైన శక్తి మహర్షికి ఉపదేశం చేశాడు. శక్తి మహర్షి తన పుత్రుడైన పరాశర మహర్షికి, ఆయన తన కుమారుడైన వ్యాస మహర్షికి ఉపదేశించాడు. వ్యాస మహర్షి ఆషాఢ పౌర్ణమి రోజున జన్మించాడు కాబట్టి, ఆ రోజుని వ్యాస పౌర్ణమిగా పేర్కొంటారు. వ్యాసుని అసలు పేరు కృష్ణ ద్వైపాయనుడు. నలుపు రంగులో ఉన్నవాడు కాబట్టి కృష్ణ అనీ, ద్వీపం (ద్వైపాయనము) మీద జన్మించినవాడు కాబట్టి ద్వైపాయనుడు అనీ ఆ పేరు వచ్చిందంటారు. అప్పటి వరకూ ఉన్న వేదాలన్నింటినీ ఒక చోటకు చేర్చి, వాటిని నాలుగు భాగాలుగా విభజించాడు కాబట్టి ఈ కృష్ణ ద్వైపాయనుడు 'వేద వ్యాసుడు'గా మారాడు. వేదవ్యాస మహర్షి మానవ జాతికే గురువు. అందుకే ఆయన పేరిట వ్యాస పూర్ణిమ రోజున గురు పూర్ణిమగా పండుగను జరుపుకుంటున్నాం. ఈ రోజున దేశమంతా గురు పూజా మహోత్సవాన్ని జరుపుకుంటారు. వేదవ్యాసుడు అనగానే మహాభారతం కూడా గుర్తుకు వస్తుంది. వ్యాసుడు మహాభారత రచయితే కాదు, అందులో ఒక ముఖ్య పాత్ర కూడా! అసలు వ్యాసుడు లేనిదే భారతం లేదు. వ్యాసుని కారణం గానే ధృతరాష్ట్రుడు, పాండురాజు, విదురులు జన్మించారు. అంటే వ్యాసుడు లేకపోతే కౌరవ పాండవులే ఉండేవారు కాదు! వ్యాసుడు భారతాన్నే కాదు, భాగవతం సహా అష్టాదశ పురాణాలన్నీ రాశాడనీ... యోగ సూత్రాలకు భాష్యాన్ని అందించాడనీ అంటారు. ఇక బ్రహ్మ సూత్రాలను రాసింది కూడా వ్యాసుడే అని చెబుతారు. అంటే హిందూ సంస్కృతికి మూలమైన శాస్త్రాలన్నింటికీ వ్యాసుడు మూల పురుషుడన్నమాట. అలాంటి వ్యాసుని గురుపరంపరకు ప్రతినిధిగా భావించి, ఆయన పుట్టిన రోజుని గురువులను ఆరాధించే గురు పౌర్ణమిగా జరుపుకోవడం ఆచారంగా వస్తున్నది. ఏ వ్యక్తికైనా మొదటి గురువు తల్లే. ఆ తర్వాత మనకు జ్ఞానాన్ని అందించి... ఏది మంచో, ఏది చెడో చెప్పే వారు గురువులు. అలాంటి గురువులను పూజించడం కోసం నిర్ణయించిన తిథి గురు పౌర్ణిమ. "గు" అంటే అంధకారం లేదా అజ్ఞానాన్ని, "రు" అంటే నిరోధించుట లేక నశింప చేయుట అని అర్థం. అంటే గురువు అనే పదానికి అజ్ఞానాన్నినశింప చేయువారు అని అర్థం స్ఫురిస్తుంది.

## సంపాదకీయం

# ఏం ఒరగబెట్టారని శాంతి బహుమతి?

ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు శ్వేతసౌధంలో విందు ఇవ్వడం, అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అధికారికంగా ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని సిఫార్సు చేయడం. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే చంచల మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన ట్రంప్ ఇరాన్ లోని మూడు అణ్వస్త్ర స్థావరాలపై (నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్) గత నెల (22–జూన్, –2025) మొదటిసారిగా తయారుచేసి పెట్టుకున్న బంకర్ బ్లస్టర్ బాంబులను ప్రయోగించి ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి తన ప్రమేయం లేకున్నా సినిమాలలో తళుక్కున మెరిసే అతిథి పాత్రవలే వచ్చి ఇరాన్‌లో విధ్వంస రచన చేసి ప్రపంచ రాజకీయాలలో ఓ చెడు ముద్రను వేసుకున్నాడు. దీని ఫలితం బహుశా ఇజ్రాయెల్ పాలకులు గాని, దానికి వంతపాడే అమెరికా అధికార గణం కూడా ఇరాన్‌ను తక్కువ అంచనా వేయడమే. గత ఇరవై ఒక్క నెలలుగా ఇజ్రాయెల్ గాజాలో ఎంతటి నరమేధం సృష్టిస్తుందో ప్రపంచం మొత్తం రెండు కళ్ళు వెడల్పు చేసుకోని చూస్తూనే ఉంది. పాలస్తీనలో ఇప్పటి వరకు (18 జూన్, %–% 2025 నాటికి) 57,800 మంది చనిపోయారని నివేదికలు తెలియజేస్తున్నాయి. వీరిలో అత్యధికంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వీరెవరు ఇజ్రాయెల్ పైకి యుద్ధానికి నేరుగా వెళ్ళినవారు కాదు. అలా అని ఈ ఇరవై ఒక్క నెలల యుద్ధకాలంలో హమాస్ పూర్తిగా తుడిచిపెట్టుకనిపోయిందా అంటే సమాధానం లేని ప్రశ్న. అంటే ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించి ఏం సాధించింది? గాజా ప్రాంతం మొత్తాన్ని నేలమట్టం చేసింది. అక్కడి ప్రజల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇది చాలదన్నట్లుగా ఇరాన్‌పైకి ఆలోచన వచ్చిందే తడువుగా (13 జూన్, 2025 న) దాడికి ఆదేశాలివ్వడం నేతన్యాహు చేసిన రెండో అవివేకపు ఆలోచన. ఇరాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే త్వరగా లొంగిపోతుంది. అక్కడి పాలకులతో కాళ్ళబేరానికి రప్పించి అణ్వస్త వ్యాప్తి నిరోధక చట్టం (ఎన్‌పిటి) మీద సంతకం చేయించుకోవాలని చూశారు. కానీ వారు అనుకున్నట్లుగా జరుగలేదు. ఫలితంగా రెండు వైపుల పది రోజుల పాటు (23 –జూన్, –2025 వరకు) జరిగిన యుద్ధంలో ఇరాన్ వైపు సుమారు ఎనిమిది వందల మంది, ఇజ్రాయెల్ వైపు వందమంది పౌరులు మరణించినట్లు సమాచారం. ఇక భౌతికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన అంశం. గతంలో ఇజ్రాయెల్ అరబ్ దేశాలతో జరిగిన యుద్ధంలో (1967) కేవలం వారం రోజుల్లోనే గెలిచింది. మళ్ళీ ఇరాన్‌పై అలాగే గెలుస్తామని అనుకోవడం ఇజ్రాయెల్ చేసిన అతి పెద్ద పొరపాటు. ఈ పది రోజుల యుద్ధంలో ఇజ్రాయెల్ రక్షణ కవచం (ఐరన్ డోమ్) ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ మిసైళ్ళ ముందు తలొంచాల్సి వచ్చింది. ఫలితంగా ఈ 77 సంవత్సరాల కాలంలో ఇజ్రాయెల్‌కు జరిగిన నష్టం ఇరాన్‌తో ఈ పది రోజుల యుద్ధంలో జరిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నేతన్యాహు అమెరికాను ముగ్గులోకి దించి ఇరాన్‌లోని అణ్వస్త్ర స్థావరాలను ధ్వంసంచేసి సంతృప్తి పడొచ్చు. కానీ దాడికి ముందే (22– జూన్, 2025) ఆయా అణ్వస్త్ర స్థావరాలనునుండి శుద్ధి చేసిన యురేనియంను ఇరాన్ తరలించిందన్నది ఓ వార్త కథనం. వెరసి అదే జరిగినా ఇరాన్ అంతర్జాతీయంగా ఈ యుద్ధం ద్వారా ప్రపంచానికి ఓ గట్టి హెచ్చరికను ఇవ్వగల్గింది. ఇరాన్ జోలికి ఎవరు వచ్చినా అంత తేలిగ్గా వదిలి పెట్టం అనేది ఆ హెచ్చరిక సారాంశం. ఈ అంశంలో ట్రంప్ మళ్ళీ ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కురుర్చింది తానేనని చెప్పి అంతర్జాతీయ మీడియాకు ఓ వార్త సాధనంగా మారగలరు కూడా. ఆపరేషన్ సిందూర్ విషయంలో కూడా అనవసరంగా తలదూర్చి తానే రెండు అణ్వస్త్ర దేశాల మధ్య కాల్పుల విరమణ కుదిర్చానని పదేపదే లీకులు ఇచ్చి మన నాయకత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేసే ప్రయత్నం చేయడం గమనార్హం. మరి ఇప్పుడు పాకిస్తాన్ అధికార గణం మళ్ళీ ట్రంప్‌ను నెత్తిన పెట్టుకొని నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని మళ్ళీ సిఫార్సు చేస్తుందేమో చూడాలి. ఇది చాలదన్నట్లుగా డోనాల్డ్ ట్రంప్ పేరును తన మిత్ర బృందంతో పాటుగా అమెరికా ప్రతినిధుల సభ సభ్యుడు బడ్డి కార్డర్ నార్వేలోని నోబెల్ కమిటీకి లేఖ పంపించడం గమనార్హం. డోనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో తన హయాం లో ఎలాంటి యుద్ధాలు, యుద్ధ వాతావరణం ఉండదని చెప్పి వ్యూహాత్మకంగానే ఇజ్రాయెల్‌తో పాలస్తీనాలోని హమాస్ తిరుగుబాటుదారుల మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ప్రకటింపచేసి, ఎన్నికలు పూర్తి అయిన మరుక్షణం నుండే తిరిగి గాజాలో ఇజ్రాయెల్ సైన్యం మారణహోమం సృష్టించడం ప్రారంభించింది.అక్కడ 24 గంటల్లో చిన్న పిల్లలకు ఆహారం దొరకకపోతే సుమారు పద్నాలుగు వేలకు పైగా చిన్న పిల్లలు చనిపోతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ, గాజాలో సహాయ చర్యల్లో పాల్గొంటున్న స్వచ్ఛంద సంఘాలు చెప్పినా వినకుండా నేటికి కూడా ప్రతిరోజు సుమరుగా 60 మందికి పైగా సైన్యం జరుపుతున్న దాడిలో చనిపోతూనే ఉన్నారు. మరి ఇవన్నీ అమెరికా అధ్యక్షుడికి తెలియకుండా జరుగుతున్నట్లేనా? దీనికి తక్షణం పెద్దన్నగా ఇజ్రాయెల్‌ను ఒప్పించి శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించి గాజా/ పాలస్తీనా పునర్నిర్మాణం దిశగా అడుగులు వేయాలి. అలాగే ఐక్యరాజ్య సమితి (యుఎన్‌ఒ) 1948లో చేసిన ఇజ్రాయెల్ ఏర్పాటుతో పాలస్తీనాకు కేటాయించిన భూభాగాన్ని అగ్రరాజ్యం (అమెరికా) ఇజ్రాయెల్, యురోపియన్ యూనియన్ దేశాలు పాలస్తీనా ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చొరవ తీసుకొని ముందడుగు వేయాలి. తద్వారా పశ్చిమాసియాలో నిత్యం రగిలే రాచపుండు మాదిరిగా ఉన్న పాలస్తీనా సమస్యకు శాశ్వతంగా తెరపడుతుంది. ఇక రెండవది ఒక వైపు నాటోసభ్య దేశాలు, అలాగే యురోపియన్ యూనియన్ దేశాలతో ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ అగ్రరాజ్యం పరోక్షంగా ఉక్రెయిన్ %–% రష్యా మధ్య యుద్ధాన్ని ప్రోత్సహిస్తూ వుంది.గత రెండున్నర సంవత్సరాలుగా రెండు దేశాల మధ్య యుద్ధం జరగడానికి పరోక్ష కారణం అగ్రరాజ్యమే. దీనినంతటినీ ప్రపంచం గమనిస్తూనే ఉంది. ఈ యుద్ధాన్ని కూడా వెంటనే విరమించేలా డొనాల్డ్ ట్రంప్ క్రియాశీలక పాత్ర పోషించాలి. అలాగే తక్షణమే ఉక్రెయిన్ దేశానికి నాటో సభ్యదేశాలతోపాటు అమెరికా కూడా ఆయుధాల సరఫరా నిలిపివేస్తే యుద్ధం నిలిచిపోతుంది. ఈ విషయంలో కూడా అగ్రరాజ్య అధ్యక్షుడిగా ట్రంప్ చొరవ తీసుకొని ఆయుధాల సరఫరా నిలిపివేయాలి. మూడవ అంశం అగ్రరాజ్యానికి (అమెరికా) ఉగ్రవాద నిర్మూలనే పెద్ద ఎజెండా అయినప్పుడు మన దేశంతో స్నేహం, పొరుగుదేశం (పాకిస్తాన్)తో ఒప్పందాలు ఇలాంటి ద్వంద్వ నీతిని అగ్రరాజ్యం అవలంబించడం మొదటి నుండి వస్తున్నదే. ఇది యావత్ ప్రపంచంలోని మేధావులను తొలుస్తున్న ప్రశ్న. అలాగే ఇజ్రాయెల్ యెమెన్ దేశంతోనూ, సిరియాలోను చేస్తున్న దాడులు వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ అగ్రరాజ్య అధ్యక్షుడిగా ప్రపంచ పెద్దన్నగా పిలువబడే డొనాల్డ్ ట్రంప్ చేయగలడా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న! ఏదిఏమైనా ట్రంప్‌ను ఏరికోరి తెచ్చుకున్న అమెరికా ప్రజలకు మిగిలిన మూడున్నర సంవత్సరాలు అమెరిక సమాజానికి, ప్రపంచానికి ఎలాంటి సందేశం ఇస్తాడో చూడాలి. మొత్తానికి డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వడం అనేది ఈ శతాబ్దాపు జోక్ మాత్రమే!

# ప్రతీ నిరుపేదకు కష్టకాలంలో అండగా ఉంటా

**అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం..**

**సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి**



**రాజేంద్రనగర్,జులై09(సూర్యరేఖ)** ప్రతీ నిరుపేదకు కష్టకాలంలో అండగా ఉంటానని మార్కండేయనగర్ సత్యసాయి పొదుపు సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి అన్నారు.బుధవారం మార్కండేయనగర్ శ్రీసత్యసాయి పొదుపు సంఘం ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులతో కలిసి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయంగా తన వంతు రూ.30వేలు అందించి భరోసాగా నిలిచారు.మార్కండేయనగర్ లో నివాసం ఉండే పవన్ కొన్ని ఏళ్లుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు.కాలనీలో ఎవరైనా ఆర్థిక సాయం చేయాలని వారు కోరారు.దీంతో విషయం తెలుసుకున్న సంఘం వ్యవస్థాపకులు గద్దె యాదగిరి వెంటనే చెల్లించి పవన్ ను పరామర్శించి వైద్య ఖర్చులకు తన సొంత నిధుల నుంచి రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించాడు.అలాగే,ఆయన ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరుకున్నారు.గద్దె యాదగిరి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రావడంతో సంఘం సభ్యులు అభినందించారు.

**అనంతరం సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ...** నిరుపేదలను అందుకోడానికి మా సంఘం నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ప్రతీ నిరుపేద కుటుంబం పట్ల తమ వంతు కర్తవ్యం నిర్వర్తించేందుకు ఎప్పుడూ సంఘం సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీవీరాంజనేయ దేవాలయ కమిటీ అధ్యక్షులు గద్దె కృష్ణ, మార్కండేయనగర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడమ్ రమేష్,సత్య సాయి పూజ సంఘం ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్, సంఘం సభ్యులు కంది అశోక్,తీరాందాస్ నరేందర్,గంజి ధనుంజయ్ బి.విజయకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**హైదరాబాద్,జూలై09 (సూర్యరేఖ)** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణాభి వృద్ధి మహి ళా శిశుసంక్షేమశాఖల మంత్రి ధనసరి అన సూయ (సీతక్క) జన్మది నం సందర్భంగా ఏఎస్‌యు.కార్యని ర్వాహక అధ్యక్షులు సాగబోయిన పాపన్న ఆహ్వానం మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ (ఎన్ టిఎఫ్ )ఆదివాసీ విద్యార్థి సంఘం( ఏఎస్ యు )ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుక ల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని సీతక్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి హరితాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పలువాయి ఉషాకిరణ్, శ్రీకాంత్ రెడ్డి,గణేష్,భగత్ చంద్ర నాగరాజు సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో రోడ్డు దిగ్బంధం



**నిజాంపేట,జులై09(సూర్యరేఖ)** మండల కేంద్రంలో దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా హమాలీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ సిమెంట్,స్టీల్ దుకాణాల బంద్ కు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో బుధవారం సిఐటియు జిల్లా అధ్యక్షురాలు బాలమణి ఆధ్వర్యంలో రోడ్డును దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె ను చేపట్టామన్నారు.ఈ సమ్మెకు దుకాణదారులు సంపూర్ణ బందుకు ప్రకటించడం జరిగిందని.నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని,హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డులో చేర్పించాలని ఆమె డిమాండ్ చేశారు.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చేయాలని పెన్షన్ తో సహా సమగ్ర సామాజిక భద్రతతో అందర్నీ భాగ్య స్వాములు చేయాలని, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు.ఎన్ పిఎస్ మరియు యుపిఎస్ ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు బండారి నర్సింలు సురేందర్ ప్రశాంత్,జాల నర్సింలు రవి బిక్షపతి, రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదలకు వరంలాంటిది





**కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై 09(సూర్యరేఖ)** కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ విఎన్ ఆర్ గార్డెన్ లో ఉప్పల్ సర్కిల్ కి చెందిన 320 కళ్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి చిల్కానగర్ డివిజన్ కి సంబంధించిన 33 మంది లబ్ధిదారులకు సుమారు రూ.33 లక్షల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...పేద వారికి కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ ఎంతో అసరగా నిలుస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది,ప్రతి ఒక్క లబ్ధిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దార్ వాణిరెడ్డి కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్, శాంతి సాయిజెన్ శేఖర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు..



**రాజేంద్రనగర్,జులై09(సూర్యరేఖ)** పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)54వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాజేంద్ర నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణమాచారి రాదేశ్యామ్,ల ఆధ్వర్యంలో ములుగు నియోజవర్గానికి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సీతక్కను ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు జరుపుకున్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణమాచారి,రాదేశ్యామ్,లు మాట్లాడుతూ...అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి సీతక్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తమ సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరని రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తాహసిల్దార్ కు వినతి..



**నిజాంపేట,జులై9(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్ టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్,కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగు లేబర్ కోడ్,లను రద్దు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనం 30వేలకు పెంచాలని.ఈపీఎఫ్ పెన్షన్15,వేలకు అమలు చేయాలన్నారు.బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలన్నారు. విధినిర్వహణలో మృతి చెందిన కుటుంబానికి రూ.30 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఠాకూర్ బీడీ వర్కర్ సిద్ధ రాములు,రాజు,అశోక్,బండారి రాజు, ఎర్ర రాజు,ఉన్నారు.

## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి..

**మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి**



**నిజాంపేట,జులై09(సూర్యరేఖ)** మండల రైతులందరూ తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ మేరకు బుధవారం రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వం ప్రతి రైతుకు 12 అంకెల నెంబర్ కేటాయిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఈ నెంబర్ దోహదపడుతుందన్నారు.మండల వ్యాప్తంగా 60 00 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోగా 5214 మంది మిగిలిపోయారని వారు కూడా భూపట్టా పాసుబుక్ ఆధార్ కార్డు జిరాక్స్‌లను క్లస్టర్ల వారిగా మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు అందజేయాలన్నారు.

## భారత్ బంద్ జిల్లాలో కనిపించని ప్రభావం..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జులై 09(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలని కార్మికులకు ప్రజలకు ఇబ్బందికరమైనటువంటి ఆ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాలు సిపిఐ సిపిఎం తదితర పార్టీ నాయకులు బుధవారం చేపట్టిన భారత్ బంద్ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ ప్రభావం చూపలేదు.ఒకరోజు ముందు నుంచే కార్మిక సంఘాలు తదితర పార్టీ నాయకులు భారత్ బంద్ అని ప్రకటించిన బుధవారం ఉమ్మడి జిల్లాలో అన్ని దుకాణాలు,పాఠశాలలు తెరుచుకొని ఉన్నాయి. భారత్ బంద్ ప్రభావం ఎంత మాత్రం ప్రభావం చూపలేదని ఇప్పటికైనా కార్మిక సంఘం నాయకులు తదితర పార్టీ నాయకులు కలిసికట్టుగా పోరాడి కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్నటువంటి చట్టాలను వ్యతిరేకిస్తూ సామాన్య ప్రజలుపై ఒత్తిడిని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను నిలిపి వేసేటట్టు పోరాడాలని పలువురు కోరుతున్నారు.

# బిగ్ బాస్కెట్ ఆన్ లైన్ గ్రోసరీ స్టోర్ ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





## పాల్గొన్న చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్,జూలై 09(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని రాఘవేంద్రనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన బిగ్ బాస్కెట్ ఆన్ లైన్ గ్రాసరీ స్టోర్ ని ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,లు హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,లు మాట్లాడుతూ. చిల్కానగర్ డివిజన్లో ని రాఘవేంద్రనగర్ కాలనీలో బిగ్ బాస్కెట్ ఆన్లైన్ గ్రాసరీ స్టోర్ ని ప్రారంభించడం ఎంతో శుభసూచకమని బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ లాంటి గొప్ప ప్రాంతాలలో ఏర్పాటు చేయాల్సిన బిగ్ బాస్కెట్ స్టోర్ ని చిల్కానగర్ డివిజన్లో ఏర్పాటు చేస్తున్నారంటే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి విశాలమైన రోడ్లు ఎక్కువ శాతం ఉద్యోగులు నివసించే ప్రాంతంగా చిల్కానగర్ డివిజన్ మారిందని ప్రాంతం కూడాదిన దిన అభివృద్ధి చెందుతున్న విషయాన్ని తెలుసుకున్న పెద్ద పెద్ద సూపర్ మార్కెట్ల యాజమాన్యం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం నిజంగా కూడా చాలా సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాలనీ సభ్యు లు,బిగ్ బాస్కెట్ యాజమాన్యం కృష్ణ సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# బోనాలకు భారీగా నిధులు మంజూరు





**ఉప్పల్ నియోజకవర్గంలో 187ఆలయాలకు రూ.55.37 లక్షల నిధులు**

**ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**ఉప్పల్,జూలై 09(సూర్యరేఖ)** బోనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్లోనే రూ. 20 కోట్ల నిధులను కేటాయించిందన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలను జరుపుకునేందుకు ఆలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 187ఆలయాలకు రూ. 55,37,500 చెక్కులను బుధవారం ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జి మందుముల పరమేశ్వర్రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు. ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి,నాచారం కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్,స్వర్ణరాజ్ శివమణి ఈవో. వెంకన్న,ఆలయాల కమిటీ ప్రతినిధులు దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి





**పట్నం మహేందర్ రెడ్డి**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై09(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ ప్రాంతంలోని జాంసింగ్ దేవాలయ ప్రాంగణంలో దేవాదాయ,రెవెన్యూ శాఖల అధికారులు కార్వాన్,నాంపల్లి నియోజకవర్గం పరిధిలో సుమారు 170 దేవాలయాలకు బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం రూ. 73 లక్షల విలువైన చెక్కులను ఆలయాల కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,కార్వాన్ ఎమ్మెల్యే కవుసర్ మొహినుద్దీన్,భారతీయ జనతా పార్టీ సెంట్రల్ జోన్ నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ,లు పాల్గొని చెక్కులను పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భవిష్యత్ తరాలకు మన సంస్కృతి,సంప్రదాయాలను చాటి చెప్పేలా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ హాజరి వేణుగౌడ్ స్వామి యాదవ్,శివరాత్రి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోను బాధితుడికి అప్పగింత



**నిజాంపేట,జులై09(సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన తాడెం తిరుపతి గత సంవత్సరం తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు. అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా సీఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ట్రాప్ చేసి బుధవారం బాధితుడుకి తన యొక్క ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ రాజేష్,పేర్కొన్నారు. ఎవరైనా ఫోను పోగొట్టుకున్నట్లైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ సైట్ లో అప్లై చేసుకోవాలన్నారు. తద్వారా పోయిన ఫోనులో తిరిగి పొందవచ్చన్నారు.

## జియాగూడ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాట్ల బాబుకు ఆలయ మర్యాదలతో సత్కారం..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 09(సూర్యరేఖ)** భారత రాష్ట్ర సమితి పార్టీ జియాగూడ డివిజన్ అధ్యక్షులు చాట్ల బాబు గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. గోల్కొండ కోట జగదాంబ మహంకాళీ ఎల్లమ్మతల్లి ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొంటేపూడి చంటిబాబు బృందం ఆలయ మర్యాదలతో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చాట్ల బాబు మాట్లాడుతూ...తల్లి సకాలంలో వర్షాలు కురిపించి,పాడిపంటలతో దేశం తులతూగేలా చూడాలని ప్రజలు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్ కు నిధులు మంజూరు..

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నెహ్రూనగర్ వాసులు..**

**మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**



**ఉప్పల్,జూలై 09 (సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ పరిధిలోని నేహునగర్ బ్లాక్ -1లో నూతన డ్రైనేజీ లైన్ కు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సుమారు రూ. 54 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దంతురి రాజు,కోయగూర బాలరాజ్,మెరుపుల బాలరాజ్ మల్లు భాయ్,సతీష్,ముసలి శ్రీనివాస్ రెడ్డి, ఫాసుదిన్ పర్వతాలు జోష్ ఉపేందర్ రెడ్డి, మనోహర్,మహిళా నాయకులు సోనీ,ఈర్షత్,భాను, లక్ష్మికాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ పారిశ్రామిక వాడలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం





**ఉప్పల్,జూలై 09(సూర్యరేఖ)** సీఐటీయు ఏఐటీయూసీ,హెచ్ఎంఎస్ యూనియన్, ల ఆధ్వర్యంలో బుధవారం జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఉప్పల్ పారిశ్రామిక వాడలో విజయవంతమైంది.సిఐటియు నాయకులు జే.వెంకన్న,ఏఐటీయూసీ నాయకులు పరమేష్, జగ్గారెడ్డి,హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు నర్సిరెడ్డి,లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం నరేంద్రమోడీ కార్మిక చట్టాలను మార్చి 4 కోడ్,లుగా తీసుకురావడం జరిగిందని, వెంటనే వీటిని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలను మార్చి బడా కార్పొరేట్ శక్తులకు పెట్టుబరుదారులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను ముందుకు తీసుకు వచ్చిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని బిజెపి రాష్ట్రాలలో అమలు చేయడం జరుగుతున్నదని స్వాతంత్రం రాకముందు వచ్చిన తర్వాత సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ తుంగలో తొక్కారని ఈ చట్టాలను వెనక్కి తీసుకొని ఎడల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5తేదీన 282 జీవోను తీసుకువచ్చినది 8 గంటల పని విధాన్ని రద్దుచేసి 10 గంటల విధానాన్ని జీవో రిలీజ్ చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.పారిశ్రామిక వాడలో ఉదయం నుండి కార్మికులు ర్యాలీ నిర్వహించి తెరిచి ఉంచిన ఉన్న కంపెనీలను బందు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రమేష్, కృష్ణమూర్తి,కర్ణాకర్ కుమార్,శ్రీనివాసరావు, భీష్మాచారి ఊర్మిళ వెంకటేశ్వర్లు,స్వామి,వెంకటేష్, రవి రాజు జంగయ్య,ఆంజనేయులు, నాగరాజు ఏఐటీయూసీ నాయకులు జగ్గారెడ్డి, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం





**ఉప్పల్,జూలై 09 (సూర్యరేఖ)** రామంతాపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం మంగళవారం రాత్రి జరిగింది.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు బీఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, రామంత పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మ ద్ రఫీక్ తదితరులు హాజరయ్యారు.గౌరవ చైర్మన్ ముత్యాల నరసింహ,వైస్ చైర్మన్ జుట్టు నరసింహ,ల ఆధ్వర్యంలో అంబేద్క ర్ సేవా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా ఆరూరి ఆనంద్,ప్రధాన కార్యదర్శిగా ముత్యాల నరేష్,కోశాధికారిగా బైగళ్ల భరత్ కుమార్ గౌరవ సలహాదారులుగా ముత్యాల చిన్న నరసింహ ఆరూరి ఈశ్వర్,ముత్యాల అంజయ్య ముత్యాల రమేష్ ముత్యాల బిక్షపతి ముత్యాల ఈశ్వర్ ముత్యాల జంగయ్య,గుండె బిక్షపతి ముత్యాల హరిదర్శన్,వైస్ ప్రెసిడెంట్ లుగా చాతల శ్రీనివాస్,ముత్యాల కుమార్,గడ్డ పురం అశోక్ గోగర్ల లింగం,ముత్యాల ఐలేశ్వర్ ప్రచార కార్యదర్శిలుగా ఉదయ్ శ్రీరామ్,గోగర్ల రాజు ఏర్పుల చంద్రశేఖర్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులుగా ముత్యాల పాండు,ముత్యాల మధు ముత్యాల ప్రేమ్ కుమార్ మద్దూరి రాకేష్ ముత్యాల మహేందర్ ముత్యాల ప్రశాంత్ ముత్యాల బాలకృష్ణ ముత్యాల అరుణ్,గోగర్ల వెంకట్,ముఖేష్ అఖిల్, ప్రణయ్,భూపతిలు ప్రమాణ స్వీకారం చేశారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జనశేఖర్



**ఉప్పల్,జులై 09 (సూర్యరేఖ)** వైజయంతి థియేట ర్ వద్ద వంద మంది కార్మికులతో తెలంగాణ మున్సిపల్ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ చిదురాల యాకస్వామి ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా వైజయంతి థియేటర్ దగ్గర కూర్చొని కార్మికుల డిమాండ్లు సుప్రీం కోర్ట్ ఆర్డర్ ప్రకారం కనీసం రూ.26 వేలు జీతం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటా యించాలని,వయసు 60 ఏళ్లు వచ్చిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను కేటాయించా లని డిమాండ్ చేశారు. నాచారంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతిసాయిజెన్ శేఖర్ సంఘీ భావం తెలియజేసి మద్దతు తెలియజేసి వారి న్యా యబద్ధమైన డిమాండ్లను అమలు చేయాలని ప్రభు త్వాలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,టేకులపల్లి రామ చందర్,విటల్ యాదవ్,కట్ట బుచ్చన్న రవి ఎస్ ఎఫ్ఐ,మున్సిపల్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 11న బుద్ధునితో నా ప్రయాణం పోస్టర్ ఆవిష్కరణ..



**బెల్లంపల్లి,జూలై09(సూర్యరేఖ)** "సిబుద్ధునితో నా ప్రయాణం" అనే తెలుగు నాటకం వాల్ పోస్టర్ ఆవిష్కరణను మంచిర్యాల,డిఆర్డిఓ కిషన్ చేతుల మీదుగా చేయనున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకి చక్కటి అవకాశమని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు జులై 11న సాయంత్రం 6:గంటలకు జిల్లా కేంద్రంలో బెల్లంపల్లి చౌరస్తాలోని ఎం.కన్వెన్షన్‌లో బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు నాటకం ప్రదర్శించను న్నారు. కావున పిల్లలు పెద్దలు అంబేద్కర్ బౌద్ధ వాదులు మేధావులు,దళిత బహుజన వాదులు అందరు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తొగరి సుధాకర్,కూన రవికుమార్, దాసరి వెంకటరమణ గొడిసెల దశరథ్,గజల్లి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మకు వెండి కిరీటం,హస్త,పాదాల తయారుకై రూ.1లక్ష ఆలయ కమిటీకి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,జూలై 09 (సూర్యరేఖ)** శ్రీరామ్ నగర్ బంగారు మైసమ్మ అమ్మవారి గుడికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అమ్మవారికి వెండి కిరీటం,హస్తాలు,పాదాలు చేయించడానికి ఆలయ కమిటీకి రూ.1లక్ష అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. బోనాల పండుగ లోపు ఆభరణాలు అందజేసేలా చూడాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ రామచందర్ శ్రీధర్ రెడ్డి,యూసుఫ్, అంజన్న,బొట్టు మల్లీ వెంకటయ్య శేఖర్,గవాస్కర్, శ్రీనివాస్,కృష్ణ,రవి,యూసుఫ్,మంగోల్,శివ, బాలరాజు ఈశ్వర్,చంద్రశేఖర్,రాజు,నరసింహ,పద్మ, కలమ్మ,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తుల మార్పిడి కోసం సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత..

**26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన బద్దం నిశాంత్ రెడ్డి.**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**



**కామారెడ్డి,జూలై 09(సూర్య రేఖ)** సికింద్రాబాద్ యశోద వైద్యశాలలో వేలంపాటి త్రివే ణి (43)ఊపిరితిత్తుల మార్పి డి ఆపరేషన్ కావలసిన ఓ నెగిటివ్ రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు డు సంప్రదించడంతో భిక్క నూరు మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేశా రు.వెంటనే కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో 26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన గడ్డం నిశాంత్ రెడ్డికి ఉప్పల శ్రీనివాస్ గుప్త తరఫున అభినందనలు తెలియజేశారు.సమాజంలో ఎవరికో ఇబ్బంది వస్తే నాకేమిటి అనే భావనను వదిలి పెట్టాల్సిన అవసరం ఉందని,తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేయాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తి పైన ఉందని అలాంటి గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తులలో నిశాంత్ రెడ్డి ఒకరిని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్,అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ అధ్యక్షునిగా ఎన్నికైన..

**ఇటుక రాజుకు ఘన స్వాగతం పలికిన మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు..**



**కొల్చారం,జూలై09(సూర్యరేఖ)** బాబుజగ్జీవన్ రావ్,డా.బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ 2025 సంవత్సరానికి గాను చైర్మన్ గా ఎన్నికైన ఇటుక రాజు తొలిసారి శ్రీ ఏడుపాయల వనదుర్గ భవానిమాతాని దర్శించుకున్నారు.ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటుక రాజు మాదిగ కు ఘన స్వాగతం పలికారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారిగళ్ళ దుర్గయ్య,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి సంజీవ్ మాదిగ,బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు యోహన్,జయరాజ్, దుర్గయ్య,మండల అధ్యక్షుడు మ్యాథరి ఏసు, గంగారాములు,నాయకులు కన్నారం భూమేష్, మాదిగ రాములు,మ్యాతరి సుధాకర్,బుట్ట నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కార్మికుల సమ్మె విజయవంతం





**జేసీ నాయకులు**
**సమ్మె విజయవంతం చేసిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపిన టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్**

**బెల్లంపల్లి,జులై09(సూర్యరేఖ)** అఖిల భారత సమ్మె సందర్భంగా బెల్లంపల్లి సింగరేణి సివిక్ కార్యాలయం నుండి,బజార్ ఏరియా, అంబేద్కర్ చౌరస్తా వరకు సింగరేణి,మున్సిపల్ కార్మికులు బారిర్యాలీ నిర్వహించారు. 4లేబర్ కోడ్,ప్రతులు దగ్ధం,సమ్మె విజయవంతం చేస్తున్న కార్మిక వర్గానికి విప్లవ జేజేలు,కార్మిక సంఘాల ఐక్యవేదిక సమ్మె విచ్ఛిన్నానికి పాల్పడుతున్న సింగరేణి యాజమాన్యానికి వంత పాడుతున్న విచ్ఛిన్నకర శక్తుల నుండి అప్రమత్తం చేసే సమ్మె విజయవంతం అయ్యింది. కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై, జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు. మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని 8.గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు జులై 9న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి. చాంద్ పాషా,టిఎన్టియుసి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. మణి రాంసింగ్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నిరటి. రాజన్న ఎస్ జికేఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏ. మహేందర్ టియుసిఐ జిల్లా కన్వీనర్, గోకర్ల శంకర్,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి




**కోమటిరెడ్డి వెంకటరెడ్డితో భేటీ అయిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్**

**కామారెడ్డి,జూలై 09(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం బుధవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రూ. 250 కోట్ల నిధులను మంజూరు చేయడానికి అంగీకరించారు. అవసరమైన ఫైల్,లను వెంటనే సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం కొత్తగా హ్యామ్ (హైబ్రిడ్ యన్యుటీ మోడల్)లో నిర్మించబోయే 12వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రోడ్లను చేర్చాలని, కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి రోడ్డును నేషనల్ హైవేగా గుర్తించాలని,ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు

**ఎమ్మెల్యే మదన్మోహన్ మంత్రిని కోరిన బ్రిడ్జి నిర్మాణ వివరాలు..**

గాంధారి నిజాంసాగర్ రోడ్,వయా లింగంపల్లి
లింగంపేట గాంధారి రోడ్,మోతే వయా గుర్జాల్
నేషనల్ హైవే44 గాంధారి,వయా తిప్పారం
లింగంపేట గాంధారి రోడ్,మోతే వయా గుర్జాల్
లింగంపేట గాంధారి రోడ్,మోతే,వయా గుర్జాల్
లింగంపేట గాంధారి రోడ్,మోతే,వయా గుర్జాల్
ఎల్లారెడ్డి గండివేట్ వెల్లుట్ల కరీంనగర్ కామారెడ్డి
ఎల్లారెడ్డి రోడ్ నేషనల్ హైవే44 తాడ్వాయి
టేక్రియాల్ నేషనల్ హైవే44 తాడ్వాయి,టేక్రియాల్
లింగంపేట పోల్కంపేట్ రోడ్

**ఎమ్మెల్యే కోరిన రోడ్ల విస్తరణ (సింగిల్ నుంచి డబుల్ రోడ్)..**

గాంధారి నిజాంసాగర్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,తాడ్వాయి,టేక్రియాల్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,మాల్తూమేద గాంధారి,మెంగారం సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,ఎల్లారెడ్డి గండివేట్, వెల్లుట్ల సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్ లింగంపేట గాంధారి నల్లమడుగు రామలక్ష్మణ్ పల్లి సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్,

**హ్యామ్ మోడల్‌లో పరిగణించవలసిన రోడ్ల వివరాలు..**

కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి హైవే క్రింద అనుసంధానం చేయవలసిన రోడ్లు,కృష్ణాజివాడి, తాడ్వాయి,ఎర్రపహడ్,లింగంపల్లి,లింగంపేట మెంగారం కొట్టాల్ లక్ష్మాపూర్ హాజీపూర్ అడివి లింగాల,ఎల్లారెడ్డి,బాన్సువాడ ఉప్పల్వాయి రోడ్. కామారెడ్డి తుంపల్లి రోడ్ వయా రామారెడ్డి నేషనల్ హైవే7 బురురుగుపల్లి వయా రాజంపేట అనుసంధానం చేయవలసిన రోడ్లు.. బస్వన్నపల్లి అరగొండ,కొండాపూర్,ఎల్లారెడ్డిపల్లి, గుండారం నడిమితండా,సిద్ధాపూర్ ఎమ్మెల్యే మదన్మోహన్ నిరంతర ప్రయత్నాల వల్ల రాబోయే రోజుల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందనున్నది. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# గోడపత్రికను ఆవిష్కరించిన ఆర్టిజన్ కార్మికులు




**రామయంపేట,జూలై 09(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టిజన్ కార్మికుల డివిజన్ కన్వీనర్ మైలారం భూమయ్య డిమాండ్ చేశారు. రామయంపేట మండలం కాట్రియాల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఈనెల 14న నిర్వహించనున్న నిరవధిక సమ్మె గోడపత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వానికి,ప్రజలకు కాంగ్రెస్ నాయకులు వారధిగా ఉండాలి..

**సంక్షేమ పథకాలు అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్..**
**జిల్లా ఇంచార్జ్ అజ్మత్ హుసేన్**



**కామారెడ్డి,జూలై 09(సూర్యరేఖ)** పార్టీ పదవులు పొందిన నాయకులు నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని జిల్లా ఇంచార్జ్ అజ్మత్ హుసేన్ అన్నారు. గాంధీభవన్ భవన్ లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి అజ్మత్ ఉల్లా హుసేన్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ కామారెడ్డి జిల్లా ఇంఛార్జి పిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ పిసిసి ప్రధాకార్యదర్శి ఉప్పుల శ్రీనివాస్ అబ్జర్వర్ వేణుగోపాల్ యాదవ్ యాదయ్య,తో సమావేశం అయ్యారు. మండల పార్టీ కమిటీల గురించి చర్చించి. కాంగ్రెస్ పార్టీ నేతలు నిత్యం ప్రజల్లో ఉండీ ప్రజల సమస్యలు తెలుసుకోవాలని జిల్లా ఇంచార్జ్ అజ్మత్ హుసేన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని దిశ నిర్దేశం చేశారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సీఎం దృష్టికి తీసుకెళ్లాలి..

**పరమేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం**



**ఉప్పల్,జూలై 09(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్ ఆధ్వర్యంలో కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీఎం దృష్టికి తీసుకెళ్తానని పరమేశ్వర్ రెడ్డి ఉద్యమకారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ రాష్ట్ర కన్వీనర్ గరిక సుధాకర్,టియుఎఫ్ మీడియా కన్వీనర్ దొమ్మటి కిరణ్,ఉద్యమకారులు బండ వినేష్,ఏరువా అశోక్, వినయ్ రెడ్డి,మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ స్థాపన దినోత్సవం పురస్కరించుకుని జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు..

**జొన్నాడ నితీష్ రెడ్డి**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై09(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ లో ఏబీవీపీ స్థాపన దినోత్సవం పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ అనుబంధ ఏబీవీపీ లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షులు జొన్నాడ నితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నితీష్ రెడ్డి మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ అనుబంధ అఖిల భారత విద్యార్థి పరిషత్ విద్యార్థుల్లో దేశంపై అంకిత భావం పెంచుతూ,దేశ సేవ వైపు యువకులను నడిపిస్తోన్నదన్నారు. ఏబీవీపీ స్థాపన దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు జొన్నాడ నితీష్ రెడ్డి జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# వర్కింగ్ జర్నలిస్ట్,లకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు ఇవ్వండి

**ఎమ్మెల్యే పీఎస్ఆర్ కు వినతిపత్రం అందజేసిన టిడబ్ల్యూజెఎఫ్ నాయకులు**



**మంచిర్యాల,జులై09(సూర్యరేఖ)** ఏలాంటి ప్రతిఫలం ఆశించకుండా సమాజ జాగృతికి నిరంతరం కృషి చేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి,ఇందిరమ్మ పథకంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ పెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజెఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు కార్యదర్శి గడ్డం సత్యా గౌడ్,లు మాట్లాడుతూ. భూముల ధరలు ఆకాశాన్ని అంటగా,వైద్యం చాలా పిరమైపోయిందని, జర్నలిస్టులు చాలా పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నామని,వర్కింగ్ జర్నలిస్టులు ఇంటి స్థలం కొనలేని పరిస్థితిలో అద్దె ఇండ్లలో నివసిస్తూ చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిపారు. నేటికీ పాత్రికేయుల సొంతింటి కల కలగానే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కొందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. గత పదేళ్ల కాలంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు (జర్నలిస్టులకు) ఆశలు చిగురించాయని అన్నారు. అవినీతి అక్రమాలను వెలికితీసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వం మాట్లాడే హక్కును హరించినా. మీడియా ఎంతో ధైర్యంగా ప్రజా సమస్యలను ఎత్తి చూపిందని తెలిపారు. ప్రజలకు పూర్తి పారదర్శక పాలన అందించడంలో పాత్రికేయుల సహకారం ఎంతో అవసరమని,వారికి మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. ఏ ప్రభుత్వానికైనా చెవులు,కళ్లు మీడియానే కాబట్టి మీడియాలో పనిచేసే విలేకరుల సంక్షేమాన్ని ప్రభుత్వం బాధ్యతగా తీసుకోవడం వల్ల పారదర్శకమైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి సమాజహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లైతే వారి కుటుంబాల స్వంతింటి కళను సాకారం చేసినట్లు అవుతుందని తెలిపారు. శాసనసభ్యులుగా తమ పరిధిలో ఉన్న సమస్యను పరిష్కరించి,ఈ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ పథకంలో ఇల్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి,జే సతీష్,కోశాధికారి సబ్బని భాస్కర్, జాయింట్ సెక్రెటరీ బి.సుమన్ జి.సురేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈ.సురేష్ ఈసీ మెంబర్స్ మడ్డి వేణుగోపాల్ గౌడ్ ఏ.శ్రీనివాస్,వీరస్వామి, యూనియన్ సభ్యులు నెల్లూరి శ్రీనాథ్,వలస మణిరాజ్,దేవరపల్లి ప్రభాకర్ మహమ్మద్ అమీన్, తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని వ్యాపారాలపై చర్యలు తప్పవు







**ఖచ్చితంగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాల్సిందే..**
**ట్రేడ్ లైసెన్సులపై ప్రత్యేక డ్రైవ్..**
**సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్**

**రాజేంద్రనగర్,జులై09(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో లైసెన్స్ రహిత షాపులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ అన్నారు. లైసెన్స్ లేకుండా వ్యాపారాలను నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. బుధవారం అత్తాపూర్ చౌరస్తాలో లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న టిఫిన్ సెంటర్ ను గుర్తించి చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు టిఫిన్ సెంటర్‌ను అధికారులు మూసివేశారు. ఈ సందర్భంగా డీసీ డాక్టర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...స్థానికంగా ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా,ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాన్ని నిర్వహించడం చట్టపరంగా నేరమన్నారు. ఈ మేరకు సహించేది లేదన్నారు. వ్యాపార సంస్థలు ఖచ్చితంగా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాల్సిందే.. ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపార సంస్థలను సీజ్ చేస్తామని,ట్రేడ్‌లైసెన్స్ రెన్యువల్ చేసుకోనివారికి జరిమానా విధిస్తామని తెలిపారు. దీంతో పాటు ఫుట్ పాత్‌ల ఆక్రమణ ప్లాస్టిక్ వినియోగం,వ్యర్థాల పారబోత,పరిశుభ్రత పాటించకపోవడం నాణ్యమైన ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచకపోవడం,వాహనదారులకు అసౌకర్యం కలిగేలా చేస్తే చర్యలు తప్పవన్నారు. ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆటోను ఢీ కొట్టిన లారీ.. ఆటో డ్రైవర్ మృతి



**మందమర్రి,జులై09(సూర్య రేఖ)** మందమర్రి మండలం లోని అందుగులపేట గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో లారీ ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడి మరణిం చాడు. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకా రం. తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గోమాస తిరుపతి (29) తన స్నేహితుడైన గువ్వల కిషోర్‌తో కలిసి కిరాయి నిమిత్తం మంచిర్యాల కు వెళ్లి తిరిగి మంగళవారం రాత్రి తాండూరుకు వెళుతుండగా మార్గ మధ్యలో అందుగులపేట సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ సమీపంలో ఆటోను గుర్తుతెలియని లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టడం తో ఆటోలో ఉన్న గోమాస తిరుపతి, గువ్వల కిషోర్‌లకు గాయాలయ్యాయి. తిరుపతికి తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా,మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కెల్విన్ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ మేరకు మృతుని సోదరుడు గోమాస రాజ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు



**రామాయంపేట,జూలై 09 (సూర్యరేఖ)** అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 77వ ఆవిర్భావదినోత్సవ మరియు జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ర్యాలీతో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహంవద్ద జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ. కేవలం 5 మందితో మొదలై జాతీయవాద భావాలతో విద్యార్థుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తూ ఈ రోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఆవిర్భవించిన “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్” 77వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జ్ఞానం! శీలం!! ఏకత!!!.. పరిషత్ ప్రత్యేక. అంటూ క్షణం క్షణం మా కణం కణం. భారతమాతకే సమర్పణం. జనంలోని జ్యోతులం జాతికొరకు వెలుగుదాం. అంటూదేశంలో విద్యార్థి సమస్యలే కాకుండా విపత్తులు సంబవించిన పుడు కూడా ముందుంటూ దేశ పునరనిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఏకైక విద్యార్థి సంస్థ “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్”. అలాగే విద్యార్థి పరిషత్ ఆవిర్భావం రోజునే జాతీయ విద్యార్థి దినోత్స వంగా జరుపుకుంటాం. పూర్వ ప్రస్తుత విద్యార్థి పరిషత్ సభ్యులకు జాతీయవాద విద్యార్థి కుటుంబసభ్యులకు 77వ “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్” ఆవిర్భావ దినోత్సవం మరియు” జాతీయ విద్యార్థి దినోత్సవ” శుభాకాంక్షలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అర్జున్ అయోధ్య ఎస్ఎఫ్ డి కన్వీనర్ దీక్షిత్,కన్వీనర్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ ఆదర్శ్ కార్యకర్తలు చందు కుమార్ ఫయాజ్, సాయి కృష్ణ,అనిల్, విష్ణు పూర్వ కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలాలకు తీరని నష్టం..

**పూడ్చిన కాలువను పునరుద్ధరించాలని తాహసిల్దార్ రజినికుమారికి వినతిపత్రం..**



**రామాయంపేట,జూలై 09(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి సాయాగౌడ్ అనే రైతు చెరువు అలుగు కుంట కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారంటూ మండల తహసిల్దార్ రజని కుమారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ...లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న ఊర చెరువు అలుగు నీళ్లు తిమ్మరగాయకుంట అలుగు కాలువ నీళ్లు పోయే దగ్గర మా పక్క భూమి వాళ్ళు కాలువను పూర్తిగా ధ్వంసం చేసి పూడ్చి వేశారని తెలిపారు. అదే కాకుండా మా పట్టా సర్వే నెంబర్ 226 అ 1మరియు 227 ఇ/3 గల భూములో నుండి నీళ్ళు పోయే విధంగా చేశారని పేర్కొన్నారు. ఈ విషయమై తాను మండల తాహసిల్దార్ రజనీ కుమారికి ఫిర్యాదు చేశారు. ఈ కాల్వ పూడ్చడం వల్ల లక్ష్మాపూర్ గ్రామంలో ఉన్న 100 మంది రైతుల పంట పొలాలకు మరియు చుట్టుపక్కల పొలాలను పంట వెయ్యకుండా ధ్వంసం చేస్తున్నారు. ఇప్పటికైనా కాల్వ పూడ్చిన దాన్ని అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కాలువ తీసి రైతులను ఆదుకోవాలని వ్యవసాయదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## బోనాల వేడుకల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి..

**రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**




**రాజేంద్రనగర్,జులై09(సూర్యరేఖ)** బోనాల వేడుకల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. బోనాల పండుగను పురస్కరించుకొని బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రానున్న బోనాలు పండుగను దృష్టిలో ఉంచుకుని పౌరసౌకర్యాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 20,21వ తేదీన బోనాల ఉత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయాల వద్ద ఎలాంటి ఇబ్బందులు పడకుండా చొరవ చూపాలని కోరారు. పౌరుల ఆరోగ్యం,భద్రత,పండుగ ఉత్సాహానికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు హామీఇచ్చారు. శివరాంపల్లి,రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లి బుద్వేల్,ఎర్రబోడ ప్రాంతాలను కవర్ చేసే ఈ డివిజన్‌లో శానిటేషన్,వీధిదీపాల నిర్వహణ,రోడ్ల గుంతల పూరింపు,ఫాగింగ్ కార్యకలాపాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో సత్యనారాయణ ముదిరాజ్, కోరని సదానంద్,హరికిషన్ జీ,సోల్కర్ రెడ్డి,బండారి బాలకృష్ణ,మల్లేష్ చారి విజయ్ యాదవ్,రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మత్స్యకారుడు మృతి



**నిజాంపేట,జులై09(సూర్య రేఖ)** గుండెపోటుతో మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండల కేంద్రంలోబుధవారం చోటుచేసుకుంది. ఈ మేరకు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. నిజాంపేట మండల కేంద్రానికి చెందిన పంపరి బిక్షపతి(60) రోజు మాదిరిగానే చేపలు పట్టుకొని సిద్దిపేట జిల్లా భూంపల్లి మార్కెట్లో చేపల విక్రయిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించినట్లు స్థానికులు తెలిపారు. అందరితో కలివిడిగా ఉండే బిక్షపతి మరణంతో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఊరు గొప్ప పేరు దిబ్బ పేట పట్టణం పరిస్థితి











**ఎక్కడ చూసిన చిన్నవానకే చిత్తడి,,,,,,**

**పట్టణంలో మురుగు కాల్వ ప్రణాళిక ఎక్కడ,,,,,**

**డబుల్ బెడ్ రూమ్ పట్టణానికి రోడ్డు అతి భయంకరం,,,,,**

**రామాయంపేట,జూలై09(సూర్య రేఖ)** యాబై సంవత్సరాల పేరొందిన పట్టణం రామాయంపేట నియోజకవర్గంగా ఎందరో పేరేందిన ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహించినా దీని పరిస్థితి మారలేదు. స్థానిక నాయకుల చిత్తశుద్ధి లోపించడం పట్టణం బాగు కోసం తమ స్వార్థపరత తమ పనులు తాము సాధించుకొని గడ్డనపడ్డారని ప్రజలు అంటున్నారు. రామాయంపేట పట్టణంలో ఏ మూల చూసిన రహదారుల వైఫల్యం మురుగునీరు వర్షపు నీరు బయటకు పంపే ప్రణాళిక శాశ్వతమైన పరిష్కారం లేకపోవడం విచారకరమని ప్రజలు అంటున్నారు. రామాయంపేట మెయిన్ గాంధీకి పోయే రోడ్లో మొగులను సాబ్ బంగ్లా నట్ట రోడ్డులో వాన పడితే మోడీ నుండి తన్నుకొని రావడం,మోకాల్లోతు నీరు చేరుకోవడం ఎన్నో సార్లు వార్తలు వచ్చినా స్పందించని కార్యవర్గాలు ఉండడం విచారకరం.కురిసిన ఎక్కడ చెరువులోకి జానెడు నీరు రాలేదు కానీ రామాయంపేట పట్టణంలోని ప్రతి మలుపు రోడ్లలో నిలిచి ఉండి పాదచారులకు,ద్విచక్ర వాహనదారులకు,కార్లకు తీవ్ర ఇబ్బందులు ఇక డబుల్ బెడ్ రూమ్ ప్రజలకైతే వారి బాధ వర్ణనాతీతం.అరణ్య రోధనగా మారిపోయింది. దేవుడు కరుణించిన పూజారి అడ్డుపడ్డట్టు వెంకటేశ్వర కాలనీ నుండి అమాలి కాలనీ వరకు గుంతల రోడ్డు అక్కడి నుంచి డబుల్ బెడ్ రూమ్ వరకు లైట్లు లేవు.కనీసం అమాలి కాలనీ చివరన ఉన్న రెండు స్తంభాలకు నెల రోజుల నుంచి కూడా లైట్లు వేయకపోవడం విన్నవించిన పట్టించుకోని సిబ్బంది వాన నీటికి చీకట్లో ప్రజలు చాలామంది పాదచారులుగా డబుల్ బెడ్ రూమ్ కు చేరుకోవాల్సి ఉండగా ఆనుకుని ఉన్న పొలాలు చెట్లు పొదల మధ్య పాములు వీర విహారం ఇంతకుముందు కొండచిలువ దారి కాచిన సంఘటన అందరికీ తెలిసిన దుర్భేదమైన దారిలో భయం భయంగా కాలనీవాసులు తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. ఎమ్మెల్యే చొరవతో సాంక్షన్ అయిన కొద్ది మట్టి పోసి పనులు మొదలుపెట్టిన ఎందుకో ఏమో హఠాత్తుగా పనులు ఆగిపోయి డబుల్ బెడ్ రూమ్ ప్రజల రోడ్ కష్టాలు ఇప్పట్లో తీరేటట్లు లేవని,ప్రమాదాలను దాటుకుంటూ జీవితం గడపావలసి వస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి చూయించి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు మున్సిపల్ కార్యవర్గం చర్యలు తీసుకోకుంటే ఇబ్బందులతో పాటు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అంటున్నారు.

## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం.. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**




**రాజేంద్రనగర్,జూలై 09(సూర్యరేఖ)** శ్రమ జీవులను మోసం చేస్తూ, కార్మికుల చట్టాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మండిపడ్డారు. రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి.ఆనంద్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం ఆరాంఘర్ చౌరస్తాలో ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ...కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు పిలుపునిచ్చారు.నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా,పేదరికం, అసమానతలు ఆకలి నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు,సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని,ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి,అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు.కార్మిక కోడ్,లు అమలులోకి వస్తే 8 గంటల పనిదినం కనీస వేతనాలు సామాజిక భద్రత కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ ఆదానీల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26,000 కనీస వేతనం,8 గంటల పనిదినం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఆశా అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ టియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు జి.సాయిలు, ఏ.రాజు శ్రీకాంత్,శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీకాంత్, ఎల్లప్ప వెంకటేష్ శేఖర్ విక్రం,అరుణ్,పెంటయ్య, నరసింహులు నిరంజన్ మల్లారెడ్డి కార్తీక్,శోభ, సునీత లక్ష్మి కార్మికులు ,పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

**హైదర్ గూడలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం..**

**అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్**



**రాజేంద్రనగర్,జూలై09(సూర్యరేఖ)** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీ శంకర్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హైదర్ గూడ,లక్ష్మీనగర్ రాంబాగ్ నల్ల పోచమ్మ దేవాలయం,శివానగర్ ప్రాంతాలలో సిసి రోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా నెలకొన్న కాలనీ సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...అత్తాపూర్ డివిజన్ లో అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.రాబోయే బోనాల పండుగ లోపు సిసి రోడ్లను వేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లకు సూచించారు. డివిజన్ లో రోడ్లు,మురికినీటి కాలువలు,విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలను దశలవాదిగా కల్పిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొమురయ్య,బీఆర్ఎస్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి,నరసింహ,హరినాథ్,శశికాంత్ శర్మ, విమల్ శర్మ,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలుపరుస్తాం

**పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్**



**కామారెడ్డి,జూలై09(సూర్య రేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ తెలిపారు. ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీలు అర్హులైన వారికి అందిస్తామని ఆమె అన్నారు.ఇప్పటికే గృహలక్ష్మి పథకం మహాలక్ష్మి పథకం రూ.500 లకే గ్యాస్ సిలిండర్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాలను అమలుపరిచామని ఆమె తెలియజేశారు.రైతులకు పరిపంటకు బోనస్ ఆధారంగా రూ.500 ఇచ్చామని ఆమె గుర్తు చేశారు.కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారని ఆమె గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ నిరుపేదల సంక్షేమం కోరే పార్టీ అని ఆమె అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

## భర్తను బండరాయితో మోది హత్య చేసిన భార్య..



**రాజేంద్రనగర్,జూలై 09(సూర్యరేఖ)** నిత్యం పీకలదాకా తాగి వచ్చి భర్త వేధిస్తుండడంతో భరించలేక ఓ మహిళ తన భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది.రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి వట్టేపల్లిలోని సైఫీ కాలనీలో ఈ ఘటన చోటు చేసుకుంది.సైఫీ కాలనికి చెందిన షేక్ మహమ్మద్, షేక్ ఫరీదా దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.కూలి పని చేసుకుని జీవించే షేక్ మహ్మద్ మద్యానికి బానిస అయ్యాడు.ప్రతిరోజు మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య,పిల్లలను వేధిస్తున్నాడు.భర్త వేధింపులు రోజురోజుకు ఎక్కువ కావడంతో ఇది భరించలేని భార్య బుధవారం ఉదయం ఇంటి ముందు నిద్రిస్తున్న తన భర్తను బండరాయితో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అకడికక్కడే చనిపోయాడు.విషయం తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు చండీ మంత్రాలయంలో గురు పౌర్ణమి వేడుకలు



**కామారెడ్డి,జూలై09(సూర్య రేఖ)** గురు పౌర్ణమి వ్యాస పౌర్ణమి సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని చండీ మంత్రాలయం హీయానంద ఆశ్రమం కామారెడ్డిలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు పరివార సభ్యులు తెలిపారు.కార్యక్రమాల వివరాలు ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ 7 గంటలకు నిత్య అర్చనలు,9 గంటలకు మహా యజ్ఞం,11 గంటలకు శ్రీ సద్గురు,అమ్మవారి పాదుక అభిషేకాలు పుష్పార్చన కీర్తనలు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ నిత్య ముక్తా స్వామి,హీయాంబికా మాత వారి సందేశం ఉంటుందని పరివార సభ్యులు తెలిపారు.అనంతరం నివేదన హారతి,మంత్రపుష్పం,శాంతిమంత్రం పఠనం,మధ్యాహ్నం ఒంటిగంటకు మహా ప్రసాదం ఉంటుందని పరివార సభ్యులు తెలిపారు.

# వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు పోరాటాన్ని తీవ్రతరం చేయాలి

**పాలకులను ప్రశ్నించాలి..**
**-జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్షియల్ సెక్టార్స్ యూనియన్**
**ఎస్.వీరయ్య**




**రాజేంద్రనగర్,జూలై09(సూర్యరేఖ)** కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని రాష్ట్ర సీఐటీయూ ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు.కేంద్ర కార్మిక సంఘాలు,ఇండిపెండెంట్ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేపట్టిన ఒక రోజు సమ్మెను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసీఈయూ) అధ్యక్షులు డి.గిరిధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేశంలో వలసపాలనను మించిన ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెకు కొద్ది రోజుల ముందే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు పని గంటలను పెంచుతూ ఉత్తర్వులిచ్చాయని చెప్పారు.దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలుగా సులభతర వాణిజ్యం కోసం మార్పు తెస్తున్నట్టు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించిన విషయాన్ని గుర్తుచేశారు.కార్మికశక్తిని చౌకగా ఉపయోగించుకోవడంతో పాటు దేశంలో బలంగా ఉన్న కార్మికోద్యమాన్ని బలహీనం చేసేందుకు వీలుగా 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్,లుగా మార్చాలని నిర్ణయించినట్టు వివరించారు.కార్మికులు పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నారనీ,ఆ సమస్యను ఎదుర్కొనేందుకు అంతే స్థాయిలో పోరాటం తీవ్రంగా ఉండాలని సూచించారు.సింగరేణితో పాటు అనేక సంస్థల్లో సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు కుట్రలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికీ కనీసవేతనాలు అత్యధిక మంది కార్మికులకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఒక కుటుంబం బతికేందుకు రోజుకు రూ. 170 సరిపోతాయని మోడీ సర్కార్ చెబుతున్నదన్నారు. మరోవైపు ఐఎల్ ఓ రోజుకు పని గంటలను 6 గంటలకు పరిమితం చేయాలని సూచిస్తే, కార్పొరేట్లు వారానికి 70 నుంచి 90 గంటలు పని చేయాలంటున్నారని తెలిపారు.ప్రపంచంలోనే 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మన దేశమని పాలకులు చెబుతున్నారనీ,ప్రజల జీవన ప్రమాణాలు మాత్రం రోజు రోజుకు దిగజారిపోతున్నాయని విమర్శించారు. సంపదను సృష్టిస్తున్న కార్మికుల వేతనాలు మాత్రం హీనంగా ఉంటున్నాయని ఆవేదన వ్యక్త చేశారు. ప్రజలు,కార్మికులు జాతీయోద్యమ స్ఫూర్తి తో పాలకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజకీయ మద్ధతు లేకున్నా సరే చారిత్రాత్మక పోరాటాన్ని చేసిన బొంబాయి వర్కర్స్ యూనియన్ ను స్ఫూర్తిగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్ మాట్లాడుతూ..రైతుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలు,కార్మికుల పాత్ర లేకుండా కేవలం విదేశీ పెట్టుబడులతో దేశం అభివృద్ధి చెందదని తెలిపారు.

**ప్రయివేటీకరణను అడ్డుకుంటాం..**
**-శ్రీకాంత్ మిశ్రా**

ఎల్ఐసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటూనే ఉంటామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఎఐఐఇఏ)జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా తెలిపారు.రూ.5 కోట్ల మూలధనంతో ప్రారంభమై ఉద్యోగులు ప్రజల భాగస్వామ్యంతో రూ.55 లక్షల కోట్ల సంపద సమకూర్చుకున్న ఎల్ఐసీని ప్రయివేటుకు అప్పజెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.దేశంలోని వాణిజ్యంతో పాటు పాకిస్తాన్ తో యుద్ధం తదితర అంశాల్లో అమెరికా జోక్యం పెరిగిపోతున్నదని తప్పుపట్టారు. ఎల్ఐసీకి ఉన్న సావరీన్ గ్యారంటీని తొలగించాలని యుఎస్ ఒత్తిడి చేస్తున్నదని ఆరోపించారు.అదే జరిగితే బీమారంగానికి అది గొడ్డలిపెట్టుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే 74 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశమున్నప్పటికీ 36 శాతమే నిధులు వస్తున్నాయనీ,ఈ నేపథ్యంలో దాన్ని 100 శాతానికి పెంచాలనుకోవడం తిరోగమన చర్యగా అభివర్ణించారు.రాబోయే వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లో బీమా చట్ట సవరణ బిల్లు ప్రవేశపెడుతున్నారనీ,ఎల్ఐసీ స్వతంత్ర ప్రతిపత్తిని తగ్గించే చర్యలను వ్యతిరేకిస్తున్నట్టు ప్రకటించారు. బ్యాంకుల విలీనానికి అంగీకరించిన ప్రభుత్వం ప్రభుత్వ సాధారణ బీమా సంస్థల విలీనానికి ఎందుకు ఒప్పుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే క్లాస్ 3,క్లాస్ 4 నియామకాలను చేపట్టాలనీ,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి వర్తింపజేయాలని మిశ్రా డిమాండ్ చేశారు. ఏఐబీఇఏ నాయకులు బీ.ఎస్.రాంబాబు మాట్లాడుతూ. కార్పొరేట్లకు తలొగ్గిన కేంద్రం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ లను తెస్తున్నదని విమర్శించారు.దీనికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని సూచించారు. బ్యాంకుల ప్రయివేటీకరణకు పూనుకుంటే నిరవధిక సమ్మెకు వెనుకాడబోమని హెచ్చరించారు.ప్రభుత్వరంగ బ్యాంకుల్లో అధిక సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలనీ,ఏళ్ల తరబడి తాత్కాలిక ఉద్యోగులుగా పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ బ్యాంకులు,గ్రామీణ బ్యాంకులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి,ఎల్ఐసీ దక్షిణ మధ్య జోనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్ బ్యాంక్ ఆఫీసర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్,బెఫీ నాయకులు నాయకులు గంగాధర్,సతీష్ తదితరులు మాట్లాడారు.హరీశ్ బాబు,సతీష్ (ఆర్ బీఐ),ఎం.శివశంకర్ (జీఐసీ), కె.వేణుగోపాల్,జయరాజు (ఎల్ఐసీ పెన్షనర్స్ అసోసియేషన్) సంఘీభావం తెలిపారు. ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి ఎల్.మద్దిలేటి జోనల్ నాయకులు పి.సుజాత తిరుపతయ్య శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియం 5 గేట్లు ముస్తూ ప్రహరీ గోడ నిర్మాణం




**విషయం తెలుసుకున్న విహెచ్ ఉప్పల్ స్టేడియం వద్ద నిరసన..**
**ప్రహరీ గోడ తొలగించే వరకు కదలనని విహెచ్**

**ఉప్పల్,జూలై09(సూర్యరేఖ)** **ఉప్పల్:** ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఇకపై మ్యాచులు జరగడానికి అంతరాయం ఏర్పడింది.ఉప్పల్ క్రికెట్ స్టేడియంలోనికి ప్రేక్షకులు వెళ్ళేందుకు ఉపయోగించే కొన్ని గేట్లు మూసివేసిన స్థలం యజమానులు.స్టేడియం ప్రక్కన ఉన్న పార్కింగ్ స్థలం ప్రైవేట్ వ్యక్తుల్లోకి వెళ్ళడంతో స్టేడియానికి పార్కింగ్ స్థలం, స్టేడియంలోనికి వెళ్ళడానికి గేట్లు ముందు ప్రహరీ గోడ నిర్మించారు.ఉప్పల్ ఇండస్ట్రియల్ ప్రాంతం కోసం గత ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ప్రభుత్వం 500 ఎకరాలు ఏపిఐఐసీకి కేటాయించింది.స్థలాన్ని అభివృద్ధి చేసి కంపెనీలకు ఇచ్చినప్పుడు పెంగ్విన్ టెక్స్ టైల్ కంపెనీ 46 ఎకరాల భూమిని దక్కించుకుంది..

**అందులో 16ఎకరాలు క్రికెట్ స్టేడియానికి ఇచ్చింది..**

కొన్ని సంవత్సరాలు నడిచిన తరువాత కంపెనీ, మూతపడింది.చేసిన అప్పులు తీర్చలేక 30ఎకరాల ఆ స్థలాన్ని బ్యాంకుకి వదిలి వేసింది.2019లో బ్యాంక్ వేలంలో బిల్డ్ బ్రిగ్స్ అనే సంస్థ వేలంతో దక్కించుకుంది.హెచ్సి ఏ23.5ఎకురాల స్థలంలో స్టేడియం నిర్మించింది.16ఏకురాలకు అదనంగా ఆక్రమించిన ల్యాండ్ ను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసుకున్నట్లు తెలుస్తుంది.మిగిలిన బిల్డ్ బ్రిగ్స్ అనే సంస్థకి చెందిన 22.5 భూమిలో క్రికెట్ మ్యాచ్ జరిగినప్పుడు పార్కింగ్ కోసం,ప్రేక్షకులను పంపివ్వడానికి అందులో నుండే స్టేడియంలోనికి వెళ్ళే గేట్లను ఏర్పాటు చేసుకుంది.ఇప్పుడు బిల్డ్ బ్రిగ్స్ అనే సంస్థ తన స్థలాన్ని రక్షించుకునేందుకు ఫ్రీ వాల్స్ తో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టింది.పార్కింగ్ నుండి స్టేడియంలోకి వెళ్ళే గేట్ల వద్ద ప్రహరీ గోడ నిర్మించింది.బిల్డ్ బ్రిగ్స్ అనే సంస్థ చర్యలతో ఉప్పల్ క్రికెట్ స్టేడియానికి మ్యాచులు జరిగే పరిస్థితి లేకుండా పోతుంది. మును ముందు మ్యాచులు జరుగుతాయా లేవా అనే సందిగ్ధం ఏర్పడింది.మ్యాచ్ లు జరిగినప్పుడు



స్టేడియం ప్రక్కన ఉన్న స్థలాన్ని పార్కింగ్ కు ఉపయోగించుకునేవారు.ఇప్పుడు మరింత ఇబ్బందిగా మారింది.ఈ విషయం తెలుసుకున్న విహెచ్ ఉప్పల్ స్టేడియం వద్దకు ఉదయం నుంచి నిరసన చేపట్టాడంతో ఐలా కమిషనర్ స్పందించాడు.

**ంపూర్తిగా కూల్చివేతలు.**

గేటు నెంబర్ 5 వద్ద నిర్మించిన ప్రహరీ గోడ ఐలా సిబ్బంది పూర్తిగా కులగొట్టారు.స్టేడియం చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ మొత్తాన్ని తొలగించడంతో వి. హనుమంతరావు వెళ్లిపోయారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గోడపత్రిక ఆవిష్కరణ..



**నిజాంపేట,జులై09(సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆర్టిజన్ కార్మికుల డివిజన్ కన్వీనర్ మైలారం భూమయ్య డిమాండ్ చేశారు.రామాయంపేట మండలం కాట్రియాల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఈ నెల14న నిర్వహించనున్న నిరవధిక సమ్మె గోడపత్రిక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

## కల్తీ కల్లు బాధితులకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ :** కల్తీకల్లు తాగి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎంపీ ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు పరామర్శించారు. ఈటల మాట్లాడుతూ కూలిపని చేసుకొనే వారు. కల్తీకల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. 7 మంది గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. 15 మంది నిమ్స్ లో ఉన్నారు. చాలామందివి కిడ్నీలు పాడయ్యాయి. ఒకరు ఇంటిదగ్గరే చనిపోగా, ఇద్దరు ఆసుపత్రుల్లో చనిపోయారని సమాచారం. బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలి. కల్లు కల్తీ కాకుండా ప్రభుత్వం నియంత్రించాలి. దీనిని తాగేవారంతా పేదవారని అన్నారు.
కూలిపని చేసుకొనే వారు ఉపశమనం కోసం కొంతమంది కల్లు తాగే అలవాటు ఉంటుంది. కల్తీ కాకుండా నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ముగ్గురు చనిపోయినారని సమాచారం.. ప్రభుత్వం కప్పి పుచ్చినా దాచినా ఇది దాగదు. ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలి. బాధితులకు వైద్యం పూర్తిగా ఉచితంగా అందించాలని డిమాండ్ చేస్తున్నాము. అధికారుల నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది.. కల్తీ నివారించాల్సిన వారు పట్టించుకోవడం లేదు. పది వేల కోట్లు ఆదాయం ఇప్పుడు 50 వేల కోట్లు అయ్యింది. ఎక్కువ అమ్మాలని డిపార్ట్మెంట్ ఒత్తిడి తెస్తుంది. ఎక్సైజ్ మీద వచ్చే ఆదాయం పాజిటివ్ ఆదాయం కాదు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## భలే చౌక బేరం... సగానికి కార్లు...

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో పాత పెట్రోల్, డీజిల్ వాహనాలపై ప్రభుత్వం పెట్టిన ఆంక్షల వల్ల సెకండ్ హ్యాండ్ కార్ల ధరలు భారీగా పడిపోయాయి. గత కొద్ది రోజుల్లో పాత కార్ల ధరలు 40 నుండి 50 శాతం వరకు తగ్గాయి. ఢిల్లీ ప్రభుత్వ నియమాలు, కోర్టు ఆదేశాల కారణంగా పాత వాహనాల అమ్మకాలపై చాలా ప్రభావం పడిందని అక్కడి వ్యాపారులు అంటున్నారు. రాజధానిలో సుమారు 60 లక్షల పాత వాహనాలు ఈ ఆంక్షల వల్ల తీవ్రంగా ప్రభావితం అయ్యాయని చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ అనే పరిశ్రమ సంఘం పేర్కొంది. ఢిల్లీలో జూలై 1 నుంచి పాత వాహనాలపై నిషేధం అమల్లోకి రావాలి. అయితే, ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్, పర్యావరణ మంత్రి ఇచ్చిన లేఖ తర్వాత ఈ నిషేధాన్ని తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇది కేవలం తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎందుకంటే ఎండ్ ఆఫ్ లైఫ్ వాహనాలపై నిషేధం పూర్తిగా రద్దు కాలేదు. ఈ నిర్ణయం తర్వాత కూడా సీజ్ చేసిన వాహనాల భవిష్యత్తుపై గందరగోళం కొనసాగుతోంది. ప్రభుత్వం కొద్దిగా ఊరటనిచ్చినా పాత వాహనాల యజమానులు, వ్యాపారులకు పరిస్థితి ఇంకా స్పష్టంగా లేదు.ఢిల్లీలో నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లు నిండిన పెట్రోల్ కార్లను, 10 ఏళ్లు నిండిన డీజిల్ కార్లను నడపడానికి అనుమతి లేదు. కోర్టు ఆదేశాల తర్వాత ఢిల్లీ ప్రభుత్వం ఈ పాత వాహనాలకు ఇంధనం పోయడంపై కూడా నిషేధం విధించింది. అంటే, జూలై 1 నుంచి ఈ వాహనాలు రోడ్లపైకి రాకూడదు. అయితే, వ్యాపారులు, సామాన్య ప్రజలు దీనిపై నిరసన వ్యక్తం చేయడంతో ప్రభుత్వం ఎయిర్ క్వాలిటీ మేనేజ్?మెంట్ కమిషన్ ను ఈ ఆంక్షలను తొలగించమని కోరింది. అయినప్పటికీ వ్యాపారులు ఇప్పటికీ ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు తమ పాత కార్లను కేవలం పావు వంతు ధరకే అమ్ముకోవాల్సి వస్తోందని అక్కడ వ్యాపారులు చెబుతున్నారు. ఉదాహరణకు, గతంలో రూ.6-7 లక్షలకు అమ్ముడైన లగ్జరీ సెకండ్ హ్యాండ్ కార్లు ఇప్పుడు రూ.4-5 లక్షలకు కూడా అమ్ముడుపోవడం కష్టంగా మారిందని తెలిపారు.పాత వాహనాలను సాధారణంగా పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి ఇతర రాష్ట్రాలకు అమ్ముతుంటారు. కానీ ఇప్పుడు ఇతర రాష్ట్రాల కొనుగోలుదారులు కూడా బేరం ఆడుతున్నారు. ఎందుకంటే వారికి ఢిల్లీలో ఉన్న పరిస్థితి గురించి తెలుసు. కరమ్ బాగ్, ప్రీత్ విహార్, పీతంపుర, మోతీ నగర్ వంటి ప్రాంతాల్లో 1000 మందికి పైగా వ్యాపారులు సెకండ్ హ్యాండ్ కార్ల వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యాపారులకు భారీ నష్టాలు వస్తున్నాయి.
వ్యాపారులకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవడంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీ నుంచి పాత వాహనాలను వేరే రాష్ట్రానికి ట్రాన్స్‌ఫర్ చేయాలంటే ఈ సర్టిఫికేట్ తప్పనిసరి. గతంలో ఈ ప్రక్రియ సులువుగా ఉండేది.. కానీ ఇప్పుడు ఆలస్యం, టెక్నికల్ సమస్యలు పెరిగాయి. మొత్తం మీద, పాత వాహనాలపై పెట్టిన ఆంక్షలు ఢిల్లీ సెకండ్ హ్యాండ్ కార్ల మార్కెట్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయి.

## వేడెక్కుతున్న రాజకీయాలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతుంది. బీఆర్ఎస్ నేతలు ఎన్నిలకు మూడేళ్ల ముందే రా రమ్మంటూ కాంగ్రెస్ నేతలకు సవాల్ విసురుతున్నారు. ప్రతి చిన్న విషయానికి సై అంటే సై అంటున్నారు. ఎన్నికలకు తెలంగాణలో ఇంకా మూడేళ్లు సమయం ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల సమరం కోసమే ఈరకమైన ప్రయత్నాలు జరుగుతున్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ తాము అమలుచేస్తున్న సంక్షేమపథకాలపై చర్చకుసిద్ధమని ప్రకటించారు. అయితే ఇందుకు తాము సోమాజీ గూడ ప్రెస్ క్లబ్ కు వస్తున్నామంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామని కేటీఆర్ అన్నారు. తాను చర్చకు సిద్ధమని ప్రెస్ క్లబ్ కు వస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు. అయితే కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. కేటీఆర్ తన సోదరి కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఫ్రస్టేషన్ లో ఉన్నారని, ముందు తన ఇంట్లో జరుగుతున్న సమస్యలను పరిష్కరించుకుని అప్పుడు చర్చకు సిద్ధం కావాలని కాంగ్రెస్ నేతలు ప్రతి సవాల్ విసిరారు. అయ్య ఫామ్ హౌస్ లో పడుకున్నాడని, ప్రతిపక్షనేతగా అసెంబ్లీకి కూడా రావడం లేదని, దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ నేతలు సవాల్ విసిరారు. తాము ఏ పాయింట్ పైనేనా చర్చకు సిద్ధమని ప్రకటించారు.




# ప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా.. సెకండ్ హీరో అని చెప్పి మోసం చేశారన్న నటుడు

రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ రాజా సాబ్. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్, సాంగ్స్ సినిమా పై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా ప్రభాస్ లుక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ సినిమాతో పాటు సలార్ 2, కల్కి 2, హనూ రాఘవపూడి దర్శకత్వంలో ఓ సినిమా, సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాల షూటింగ్స్ జెట్ స్పీడ్ తో జరుగుతున్నాయి. ప్రభాస్ సినిమాలన్నీ ఇప్పుడు పాన్ ఇండియా రేంజ్ లో విడుదలకు రెడీ అవుతున్నాయి. దాంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న డార్లింగ్ అభిమానులు ఆయన సినిమా కోసం ఈగర్ గ ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రభాస్ నటించిన సినిమాల్లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ మిస్టర్ పర్ఫెక్ట్.. దశరద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ మూవీలో ప్రభాస్ స్టైలిష్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్నాడు. కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ప్రభాస్ సినిమాలో నటించి తప్పు చేశా అని ఓ నటుడు అన్నారు. ఇంతకూ అతను ఎవరో తెలుసా.? బుల్లి తెర నటుడిగా మంచి పేరు తెచ్చుకున్న నటుల్లో సాగర్ ఒకడు. మొగలిరేకులు' సీరియల్ తో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సాగర్. ఇప్పుడు ఆయన హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాగర్ నటిస్తున్న ది 100 సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో సాగర్ మాట్లాడుతూ.. షాకింగ్ విషయం తెలిపాడు. మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమాలో ప్రభాస్ స్నేహితుడిగా కనిపించాడు సాగర్. అయితే ఆ సినిమాలో తనకు సెకండ్ హీరో పాత్ర అని చెప్పారని.. తీరా సినిమా తీరా సెట్‌కి వెళ్లాక చాలా సీన్లు కట్ చేసేసి చిన్న పాత్ర చేశారని సాగర్ అన్నారు. నేను మిస్టర్ పర్ఫెక్ట్ సినిమాకు 15 రోజులు డేట్స్ ఇచ్చా.. కానీ రెండు మూడు రోజులు నాపైన సీన్స్ తీయలేదు.. అప్పుడు నేను వెళ్లి అడిగా రేపటి నుంచి ఉంటాయి అని చెప్పారు. తీరా సీన్స్ చేసే టైంలో నేను డైరెక్టర్ ను అడిగా .. కొన్నిసార్లు క్యారెక్టర్స్ మారుతుంటాయి అర్థం చేసుకోండి అని చెప్పారు. దాంతో నేను చేయను అని వచ్చేశా..



# కొత్త సినిమా అనౌన్స్ చేసిన స్టార్ బాయ్ సిద్దు.. టైటిల్ అదిరిపోయిందిగా..


'కృష్ణ అండ్ హిజ్ లీల' చిత్రంతో ఆకట్టుకున్న స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, దర్శకుడు రవికాంత్ పేరెపు కలయికలో మరో సినిమా రాబోతుంది. ఈసారి వారు 'బ్యాడాస్' అనే విభిన్న చిత్రం కోసం చేతులు కలిపారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రం సిద్ధును మనం ఇంతకు ముందు ఎన్నడూ చూడని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. సిద్ధు జొన్నలగడ్డ మంచి నటుడే కాకుండా, ప్రతిభగల రచయిత కూడా అనే విషయం తెలిసిందే. 'బ్యాడాస్' సినిమాకి రవికాంత్ పేరేపుతో పాటు సిద్ధు జొన్నలగడ్డ రచయితగా వ్యవహరిస్తున్నారు. రవికాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. టిల్లు పాత్రతో వినోదాన్ని పంచి, ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిద్ధు జొన్నలగడ్డ.. ఇప్పుడు 'బ్యాడాస్'లో కొత్తగా కనిపించబోతున్నారు. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కనిపించడమే కాకుండా.. లోతైన మరియు పరిణతి చెందిన నటనతో మెప్పించబోతున్నారు.



# టాలీవుడ్‌లో నెపోటిజం.. ఇక్కడ పనిచేయవు.. మంచు మనోజ్ కామెంట్స్!

సినిమా ఇండస్ట్రీలో ఎక్కువగా వినిపించే పదం నెపోటిజం. ఈ పదం ఇటీవల సినీ పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తోంది. ఈ పదానిరి అర్థం మరి సింపుల్‌గా చెప్పాలంటే.. తన కుటుంబం బ్యాక్‌గ్రౌండ్ అండతో స్టార్‌గా ఎదగడమే. ఒక రకంగా బంధుప్రీతి అన్నమాట. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలో కొందరు అలానే వచ్చినప్పటికీ.. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన ఎదిగిన వాళ్లు కూడా ఉన్నారు. అలా ఎదిగిన వారిలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. అయితే తాజాగా నెపోటిజంపై హీరో మంచు మనోజ్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. సుహాస్ హీరోగా వస్తోన్న ఓ భామ అయ్యో రామా మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు మంచు మనోజ్ మాట్లాడారు. యూట్యూబ్‌తో కెరీర్ మొదలుపెట్టి హీరో స్థాయికి చేరుకోవడం అంటే మామూలు విషయం కాదని సుహాస్‌పై ప్రశంసలు కురిపించారు. తాను కూడా నెపో కిడ్‌నే అని.. కానీ టీమ్ అంతా కష్టపడితేనే మూవీ సక్సెస్ అవుతుందని తెలిపారు. అయితే టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల ఇంటర్వ్యూలో నెపోటిజం గురించి మాట్లాడారు. దీనికి కౌంటర్‌గానే మంచు మనోజ్ మాట్లాడి ఉంటారని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ..'నేను కూడా నెప్టో కిడ్‌నే. అయితే ఇక్కడ ఆ పప్పులేం ఉడకవు. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే సినిమాల్లో వస్తారంటే అది ఒక రకంగా హెల్ప్ అవుతుంది. నేను కూడా అలానే వచ్చా. నెప్టో కిడ్‌గా చెబుతున్నా.. ఇక్కడ అలాంటివి పనిచేయవు. ఎవరైనా దేకాల్సిందే. ఒక సినిమా సక్సెస్ అనేది.. పెద్ద స్టార్ చేశారా? ఎంత డబ్బు అనేది ముఖ్యం కాదు.. సినిమా ఎప్పటికీ సినిమానే. మనస్ఫూర్తిగా మనం కష్టపడి పనిచేస్తే సినిమా సక్సెస్ అవుతుంది.' అని అన్నారు. కాగా.. మాళవికా మనోజ్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాను రామ్ గోదాల డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఈ చిత్రం ఈ నెల 11న థియేటర్లలో విడుదల కానుంది.

# '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్' నుంచి శివన్న ఫస్ట్ లుక్ రిలీజ్



సప్త సాగరాలు దాటి సినిమా దర్శకుడు హేమంత్ రావు కొత్త సినిమాను ప్రారంభించాడు. కన్నడ చక్రవర్తి శివరాజ్‌కుమార్‌తో ఒక సినిమాను తెరకెక్కిస్తున్నాడు. 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రంలో పుష్ప చిత్రంలో అలరించిన నటుడు డాలీ ధనుంజయ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇటీవలే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి శివరాజ్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ లుక్‌లో శివన్న గన్ పట్టుకుని గుఢచారి లుక్‌లో కనిపిస్తున్నాడు. సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,